18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 19 ఫిబ్రవరి 2025 | పేజీలు 16

## పారదర్శకతకు
# ప్రామాణికమే నక్ష..

**పట్టణీకరణలో అధునాతన భూ పరిపాలన...**

**ప్రభుత్వం.. పౌర భాగస్వామ్యంతో భూ రికార్డుల ధ్రువీకరణ..**

**డిజిటల్ ప్లాట్ ఫామ్ ల ద్వారా సులభమైన ఆక్సిస్..**
**భౌగోళిక డేటాతో ఖచ్చితమైన ప్రణాళిక...**

**భూ అన్యాక్రాంతానికి ఆస్కారం లేకుండా చేయడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. ముఖ్యమంత్రి చంద్ర బాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజన్..**

**అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ఉద్ఘాటన**




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : భూ అన్యాక్రాంతానికి ఏమాత్రం ఆస్కారం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని అహుడా చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. మంగళవారం స్థానిక గుత్తి రోడ్డు పసుపుల కన్వెన్షన్ హాల్లో నేషనల్ లాంచ్ ఆఫ్ సిటీ సర్వే ప్రోగ్రాం కార్యక్రమాన్ని అహుడ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా

మిగతా 03 ▸▸




## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# మరోసారి నిర్లక్ష్యం!

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పైనుంచి పడి రోగికి తీవ్ర గాయాలు**

**అడ్మిషన్‌లో ఉన్న రోగి పైనుంచి ఎలా పడ్డాడు?**

**కవరింగ్ చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుడివాడకు చెందిన రోగి పీడియాట్రిక్ వార్డ్ నుంచి పైనుంచి పడి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చికిత్స నిమిత్తం చేరిన అతను ఆసుపత్రి పరిధిలోని ఎంఎం వార్డులో ఉంటూ చికిత్స పొందుతున్నాడు. అయితే చికిత్స పొందుతున్న సదరు రోగి ఎలాంటి సమాచారం లేకుండా పీడియాట్రిక్ వార్డులో వెళ్లి అక్కడి నుంచి ఒక్కసారిగా పైనుంచి కింద పడటం తో తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

### అనుమానాలు ఇలా..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిదర్శనం అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. గతంలో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని మృతి చెందినట్లు మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు నివేదికలు అందించి దౌర్భాగ్యమైన పరిస్థితికి వారి నిర్లక్ష్యం నిదర్శనంగా మారిన వారిలో ఎలాంటి మార్పు రా వలేదు. కనీసం ఇకనైనా తమ పద్ధతులను మార్చు కుందామనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా దౌర్భా గ్యంగా వ్యవహరిస్తున్న తీరు మరోసారి బయట పడింది.

### అడ్మిషన్‌లో ఉన్న రోగి పీడియాట్రిక్ వార్డుకు ఎందుకు వెళ్ళాడు?

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో చేరిన గుడివాడకు చెందిన రవి అనే పేషంట్ ఒక్కసారిగా పీడియాట్రిక్ వార్డులోకి ఎందుకు వెళ్ళాడు. ఇదే ప్రస్తుతం అర్థం కాని ప్రశ్న. ఒక్కసారిగా రెండవ అంతస్తు నుంచి దూకి తీవ్ర గాయాల పాలైన అతనిని సంబంధిత వార్డుకు చెందిన వారు పట్టించుకోకపోవడంతో అతను అక్కడి నుంచి వెళ్ళిపోయాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి అధికారులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి వ్యవహారాలు తరచూ చోటు

మిగతా 2లో



## అసంఘటత కార్మికులను
# ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్ : అసంఘటిత రంగ కార్మికులను ఈ – శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ, జిల్లా సమన్వయ, జిల్లా స్థాయి అమలు కమిటీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు లక్షల మంది అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో చిన్న , సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, తాపీ మేస్త్రులు, శాంత్రి వర్కర్స్, ఎలక్ట్రిషన్, ఇసుక బట్టీలో పనిచేసే కూలీలు, రిక్షావారు, టైల్స్ పనిచేసేవారు,

మిగతా 03 ▸▸

# సమర్థతకు పట్టం..

**జేఎన్టీయూఏ ఉపకులపతిగా ఆచార్య హెచ్. సుదర్శన్ రావు నియామకం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్



జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవి ద్యాలయం అనంతపురం రెగ్యులర్ ఉపకుల పతిగా ఆచార్య హెచ్ సుదర్శన్ రావును నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఆచార్య హెచ్ సుదర్శన్ రావు జేఎన్టీయూఏ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, జేఎన్టీయూఏ రెక్టర్, ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ డైరెక్టర్గా సమర్థవంతమైన విధులు నిర్వహించారు. సమర్థవంతమైన ఆచార్యునికి రెగ్యులర్ ఉపకులపతిగా నియమించడంతో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ సందర్భంగా పలువురు ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# మెప్మాలో అక్రమాలకు చెక్..

**పక్కా సర్వేకు కూటమి ప్రభుత్వం శ్రీకారం**

**పొదుపు సంఘాల వివరాల కోసం యాప్**

ధర్మవరం మేజర్ న్యూస్:

జిల్లాలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో అక్రమాలకు, బోగస్ పొదుపుసంఘాలకు ఇక చెక్ పడనుంది. అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమవుతోంది. వైసీపీపాలనలో పొదుపు సంఘాల స్ఫూర్తి దెబ్బతింది. సంఘాల పేరుతో అధికారులు,కొంతమందినాయకులు విడుదలైన నగదు దిగమింగారు. అయితే ప్రస్తుత కూటమి. ప్రభుత్వం ఈ వ్యవహారం పై దృష్టి సారించింది. ప్రభుత్వ పథకాలకు అర్హులు, అనర్హులు ఎవరు? వారికి ఎంత లబ్దిచేకూరింది. తదితర అంశాలను సర్వే ద్వారా సేకరించి కంప్యూటరీకరణ ద్వారా గుర్తిస్తారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష. ఈ ప్రకారం బుకార్యాచరణ మొదలైంది. శ్రీసత్యసాయిజిల్లాలోని మెప్మాలో 8 వేల పొదుపుసంఘాలు ఉన్నాయి. పొదుపు సంఘాల సభ్యులు నెలవారి సమా




వేశాలు నిర్వహిస్తుంటారు. అయితే ఈ సమావేశాలకు రాకుండా వచ్చినట్లు నమోదు చేయడం మృతులను సభ్యులుగా కొనసాగించడం, బినామి మీ పేర్లతో సంఘాలను ఏర్పాటు చేసి రుణాలు కాజేయడం, పొదుపునిధులను ఇష్టానుసారం అప్పుగా ఇవ్వడం వంటి అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. ఇక వీటన్నిటికీ చెక్ పడనున్నది. ఇక నెలవారి సమావేశాలకు బయోమెట్రిక్ ఆధారిత ముఖ హాజరు తప్పనిసరి చేశారు.

### ప్రత్యేక యాప్ రూపకల్పన :

పొదుపు సంఘాలలో ప్రతి సభ్యురాలు వివరాలు చిటికెలో తెలుసుకొనేలా

03

## అధికారుల సమీక్షలకు
# మీడియాకు అనుమతి నిరాకరణ

**రహస్యంగా సాగుతున్న సమీక్షలు**

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు పలు జిల్లా స్థాయి కార్యాలయాలలో జరుగుతున్న సమీక్షలకు అధికారులు మీడియాకు అనుమతి నిరాకరిస్తున్నారు. జిల్లాస్థాయి అభివృద్ధి ప్రణాళిక, జిల్లా మంత్రులతో పాటు ఇన్చార్జి మంత్రి పర్యటనకు వచ్చినప్పుడు కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమీక్షలకు సైతం మీడియాను అధికారులు దూరంగా ఉంచుతున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే అధికారుల సమీక్షకు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు నిర్వహించే సమీక్షలకు సైతం మీడియాను దూరంగా ఉంచుతూ అధికారులు రహస్యంగా సమీక్షలు నిర్వహించడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా స్థాయి లోని అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల సరైన దృక్పథంతో పని చేయలేనప్పుడు జిల్లా స్థాయి అధికారులు వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేసే సన్నివేశాలు, వివిధ శాఖల అధికారుల అవినీతిపై ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినప్పుడు అలాంటి విషయాలు బయటకు వెల్లడి కాకుండా ముందస్తుగా అధికారులు జాగ్రత్త పడుతూ పాత్రికేయులను సమావేశాలకు దూరంగా ఉంచుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి పట్టణంలోని సాయి ఆరామం నందు జరిగే సమీక్షలకు మాత్రమే మీడియాకు అనుమతి ఇస్తున్న అధికారులు, కలెక్టర్ కార్యాలయంలో తరచూ జరిగే సమీక్షలకు

మిగతా 2లో

## అధికారుల సమీక్షలకు మీడియాకు
# అనుమతి నిరాకరణ

▸▸ మొదటి పేజీ తరువాయి

మీడియాను దూరం పెడుతున్నారు. గత రెండు నెలల నుంచి జిల్లాలోని పలు శాఖల అధికారుల పనితీరుపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు జిల్లాలోని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. అలాంటి విషయాలు బయటకు వెల్లడి కాకుండా, మీడియాకు తెలియకుండా ఉంచుతుండడం గమనార్హం. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో ఇప్పటివరకు రెండు సమీక్షలు జరిగాయి. గతంలో సత్యసాయి బాబా జయంతి వేడుకలకు సంబంధించి జరిగే సమీక్షలలో స్థానిక పాత్రికేయుల నుంచి కొన్ని విషయాలను అధికారులు –ప్రజాప్రతినిధులు అడిగి తెలుసుకునేవారు. పట్టణ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలి, ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి అనే అంశాలపై స్థానిక పాత్రికేయులను అడిగి తెలుసుకునేవారు. ప్రస్తుతం శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలతో పాటు జిల్లాస్థాయి అభివృద్ధి ప్రణాళిక ఇతరత్రా అంశాల గురించి జరిగే సమావేశాలలో మీడియా ప్రతినిధులు పాల్గొనరాదని అధికారులు ముందుగా తెలియజేస్తున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అధికారులు తాము చెప్పదలచుకున్నది సమాచార శాఖ ద్వారా విషయాలను పత్రికల వారికి పంపుతున్నారు. సమీ క్షలలో జరిగిన విషయాలు బయటకు రాకుండా అధికారులు మీడియాను దూరంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా పుట్టపర్తి పురపాలక సంఘం నెలవారి సమీక్ష తోపాటు అత్యవసర సమీక్షలు మీడియాకు తెలియకుండా నిర్వహిస్తున్నారు. అధికారుల అవినీతి, అలసత్వం, అభివృద్ధిలో వెనుకబాటుతనం తదితర విషయాలపై కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించే విషయాలు బయటకు తెలియకుండా మున్సిపల్ అధికారులు సమావేశాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి ఆర్థిక సహాయం



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** స్థానిక ఉన్నత పాఠశాలలో (1967బి1968) ఎస్.ఎస్.ఎల్.సి చదివిన పూర్వ విద్యార్థి చదువుకున్న పాఠశాలకుబడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమలో భాగంగా ఉపాధ్యాయులగా పదవి విరమణ పొందిన కె.లింగన్న 5000 ఆర్థిక సహాయం ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్‌కు మంగళవారం అందించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య, పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఉపాధ్యాయులు పాఠశాలకు ఆర్థిక సాయం అందించిన కె.లింగన్నను అభినందించారు.

## ఉరవకొండ, వెలిగొండ రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి : ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఆధార్ తరహాలో ఉండే 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రామాణికంగానే వ్యవసాయ పథకాలు, రాయితీలు పొందేందుకు అర్హత కలిగి ఉంటారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ, వెలిగొండ రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ డి ఏ పద్మజ మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రాల్లో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ వ్యవసాయ సిబ్బందికి సమర్పిస్తే వారు రైతు విశిష్ట సంఖ్య కోసం తమ వివరాలు నమోదు చేస్తారని సూచించారు. భవిష్యత్తులో భూమి కలిగిన ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమన్న విషయాన్ని గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలని, విచక్షణ రహితంగా, ఎక్కువ మోతాదులో ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ప్రతి రైతు జీవన ఎరువులు ట్రైకోడెర్మా విరిడి, పి ఎస్ బి వాడకాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు అర్హత కలిగి ఉంటారని దిశా నిర్దేశం చేశారు. ఎండు తెగులు నివారణకు పశువుల ఎరువుతో ట్రైకోడెర్మా విరిడి కలిపి వేసుకోవాలని చెప్పారు. కంది పంటలో అధిక దిగుబడులు సాధించడానికి నూతన వంగడాల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, ఆత్మ బీటీఎం కిన్నెర, రైతు సేవా కేంద్రం సిబ్బంది లక్ష్మీదేవి, శ్రీ లీల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పరిగి మండల వ్యాప్తంగా
# జోరుగా వడ్డీ వ్యాపారం
### - ఇష్టా రీతిన వడ్డీ చక్రవడ్డీలు వసూలు



**పరిగి, మేజర్ న్యూస్:** ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దందాకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిగి మండలం వ్యాప్తంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు భవన నిర్మాణ కార్మికులు చిరు వ్యాపారులు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, రోజు కూలీ చేసుకునేవారే ఈ వడ్డీ వ్యాపారుల టార్గెట్. సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. అప్పట్లో ఎందరో గ్యాంబ్లింగ్ తో డబ్బులు పోగుచేసుకొని వ్యాపారస్తులకు దుకాణాలు పెట్టుకోవడానికి వ్యాపారం అభివృద్ధి చేసుకోండి అని మాయమాటలు చెబుతూ పెద్ద మనుషుల ముసుగులో వారం వడ్డీ పది రూపాయలతో దందా విస్తృతంగా నిర్వహిస్తున్నారు . పదిమందికి ఒక లక్ష రూపాయలు వారం వడ్డీకి ఇవ్వడం వారానికి 10000 చొప్పున నాలుగు వారాలకు 40,000 వీరి ఆదాయం. ఇటీవల మండల కేంద్రంలో ఒక హోటల్ యజమానికి గతంలో నాలుగు లక్షలు ఇచ్చి అధిక వడ్డీలతో అడ్డంగా వసూలు చేసుకున్నారు .మళ్లీ పది లక్షలు ఇచ్చి పదికి 30 లక్షలు కట్టాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు చిరు వ్యాపారస్తులను జలగల్ల పిడిస్తున్నారు దీనికి తోడు డైలీ ఫైనాన్స్ నెల వడ్డీలు నడుపుతూ అడ్డంగా దోచుకుంటున్నారు. మండలంలో రోడ్ సైడ్ ఉన్న హోటల్స్ కు డైలీ ఫైనాన్స్ యజమానులతో ఒక్కరోజు లేట్ అయితే ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు వీక్లీ ఫైనాన్స్ వ్యాపారులు అధిక సంఖ్యలో కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా హిందూపురం పరిగి కొడిగేనహళ్ళి పరిగి చుట్టుపక్కల ఉన్న కొంతమంది నిర్వహిస్తున్నారు గ్రామాల్లో అనుమతులు లేని చీటీలు నడిపిస్తూ ఇష్టానుసారంగా అధిక వడ్డీలకు తీసుకొని వాటిని చెల్లించలేక గ్రామాలను వదిలి కుటుంబాలకు దూరంగా ఒంటరిగా బతుకు తున్నా వారి సంఖ్య మండల వ్యాప్తంగా ఎక్కువగా వినిపిస్తుంది,ఆ కుటుంబం లో ఇంటి పెద్ద దిక్కు లేక మహిళలు చిన్నపిల్లల పరిస్థితి దారుణంగా తయారవుతుంది దీనికి తోడు చిన్నచిన్న టీ స్టాల్ పెట్టుకొని సామాన్యులకు డబ్బులు ఆశ చూపి అప్పిస్తూ మధ్యతరగతి కుటుంబలకు ఫైనాన్స్ ఇస్తున్న వారే అధికం. సోమవారం నుంచి ఆదివారం వరకు ప్రతీ గ్రామం, వీది తిరుగుతూ ఫైనాన్స్ ఇస్తున్నారు. ఇదే క్రమంలో అమాయక ప్రజల నుంచి రూ.10 నుంచి రూ. 15 వడ్డీ వసూలు చేస్తున్నారు. ఒకవేళ చెల్లించలేకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీ నోట్లు మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎవరికైన చెబితే అసభ్యకరంగా మాట్లాడుతున్నారని అవసరమైతే వస్తువులు లాక్కుపోతామంటూ బెదిరిస్తున్నారని స్థానికులు చెబతున్నారు. ముఖ్యంగా శనివారం ఆదివారం సోమవారం ప్రయివేటు ఫైనాన్స్ వాళ్ళు హిందూపురం నుంచి వచ్చి వ్యాపారులకూ బెదిరింపులు ఎక్కువ అవ్వుతున్నాయంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారుల నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# మరోసారి నిర్లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

చేసుకుంటున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎటు చూసినా నిర్లక్ష్యానికి నిదర్శనం వారి వ్యవహారం ఉంటుందని విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు కనీసం వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో తలెత్తుతున్నాయి.

### కవరింగ్ చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

పేషంట్ రెండవ అంతస్తు నుంచి దూకి తీవ్ర గాయాలు పాలైన సంఘటనకు సంబంధించి ఎలాంటి తప్పిదం జరగలేదని సంబంధిత సెక్యూరిటీ సిబ్బంది కేవలం కారు దగ్గర కింద పడ్డాడని కవరింగ్ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది ఆయా విభాగాలకు సంబంధించిన రోగి ఇతర విభాగాలలో వెళుతుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో వారి విధులు నిర్వహించకుండా వారు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొందరి వ్యవహారం తీవ్ర విమర్శలకు తావిస్తున్న నేపథ్యంలో వారిపై చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తుండడంతో ఇలాంటి పరిస్థితులు రోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వ్యవహారాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మంత్రి ఎదుగుదల ఓర్వలేకనే తప్పుడు వార్తలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ధర్మవరం శాసన సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పై ఈనాడులో ప్రచు రించిన వార్త అవాస్తవమైనదని కుందుర్పి మండల బిజెపి నాయకుడు సజ్జల వెంకటేష్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం ప్రజలతో ఉంటూ నియోజకవర్గం ప్రజా సమస్యలపై స్పందిస్తున్న సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ప్రజల్లో అపారమైన అభిమానాన్ని చురుగోన్నారని అది ఓర్వలేక ఒక పత్రిక అసత్య వార్తలు ప్రచురించాటని అయన తప్పు పట్టారు. తక్కువ సమయంలో ప్రచారం నిర్వహించి గెలుపొందిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అశేషకృషి చేస్తున్నారని, ప్రముఖ దినపత్రికలో ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచురిచడని తప్పుపట్టారు. ఇలాంటి అసత్యవార్తలు ప్రచురితం కాకుండా చూడాలన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నక్కలపల్లి విద్యార్థిని



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** మండల పరిధిలో నక్కలపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెంకట రామిరెడ్డి కూతురు వై. రూప అమరాపురం మండల పరిధిలోని హలుకూరు సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు 8వ తరగతి చదువుతుందన్నారు. క్రీడల్లో కూడా రాణిస్తూ జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు గత వారం రోజులు పాటు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడంతో నిర్వాహకులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు . మహారాష్ట్ర లోని నాసిక్ లో గురువారం నుంచి ప్రారంభమయ్యే జాతీయ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు ఈ పోటీలకు కూతురు వై.రూప అర్హత సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ పద్మావతికి ఫిజికల్ డైరెక్టర్ (పిడి) రోజాకు టిడిపి నాయకుడు కృతజ్ఞతలు తెలిపారు

## భూ రీ సర్వే పనులను తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ బి వినూత్న



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే పనులను మంగళవారం మండల తాసిల్దార్ అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ, రి సర్వే పనులను భూములున్న రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని రైతులకు సూచించారు. ఈ రీ సర్వేలో రైతులు అందురు హాజరై మీ పొలం హద్దులు సర్వే టీమ్ కు చూపించి భూ రీసర్వ అధికారులకు సహకరించాలని ఆమె రైతులనుకోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, వీఆర్వో గోపాల్, లింగారెడ్డి, విలేజ్ సర్వేర్ గీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు గ్రామంలో శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రాతి దూలం లాగుడు పోటీలు చివరిరోజు మంగళవారం నిర్వహించారు. అలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాథవ్, చిన్నరెడ్డి యాథవ్ అద్యక్షతన నిర్వహిస్తున్న ఎద్దుల పోటీలకు ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తమ్ముడు టిడిపి ఇంచార్జీ గుమ్మనూరు నారాయణ, టిడిపి జిల్లా అద్యుక్షులు వెంకటశివుడు యాదవ్, విచ్చేశారు. విచ్చేసిన వారికి రంగస్వామి రెడ్డి యాదవ్ చిన్నరెడ్డి యాదవ్, మద్దిలేటి గ్రామ నాయకులు మేళతాళలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నాయకులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం నిర్వాహకులకు రూ1,01,016లను ఎమ్మెల్యే ఇచ్చారు. అంతేకాకుండా ఎర్పాటు చేసిన సమావేశం రైతులను ఉద్దేశించి పలు విషయాలను ఎమ్మెల్యే మట్లాడారు. **ముగిసిన రాతి దూలం లాగుడు పోటీలు :** తొండుపాడులో గ్రామంలో వేలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాతి దూలం లాగుడు పోటీలు మంగళవారం రోజు ముగిసాయి. న్యూక్యాటగిరి సీనియర్ విభాగాల్లో జరిగిన పోటీల్లో నంద్యాల జిల్లా అయా జిల్లాల కు చెందిన వృషబాలు పాల్గొన్నాయి. పోటీల్లో విజేతలకు అలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్ అద్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి జింకాల నారాయణ స్వామి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, టిడిపి నాయకులు ప్రతాప్, తిమ్మప్ప, గోపాల్ రెడ్డి, రగస్వామితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పారదర్శకతకు ప్రామాణికమే నక్ష..

▸▸ మొదటి పేజీ తరువాయి



అహుడ చైర్మన్ టి సి వరుణ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ టి సి వరుణ్ మాట్లాడుతూ.. పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో పౌరుల భూ సంరక్షణ పెను సవాలుగా మారిందన్నారు. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అహుడ పౌరుల భూ సంరక్షణను బాధ్యతగా తీసుకుందన్నారు. అందరి సమిష్టి భాగస్వామ్యంతో ట్రాన్సురెన్సి గవర్నెన్స్ అందించడమే కాకుండా డిజిటల్ ప్లాట్ఫాముల ద్వారా సులభమైన ఆక్సిస్ తో భౌగోళిక డేటాతో ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించి భూ రికార్డుల ధ్రువీకరణ ప్రారంభించామన్నారు. తాజాగా అమలు చేయబోతున్న నక్ష సంపూర్ణ పారదర్శకతకు ప్రామాణికమని అహుడ చైర్మన్ టిసి వరుణ్ పునరుద్ఘాటించారు. అనంతరం అనంతపురం పార్లమెంట్ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అహుడ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రోజు రోజుకి పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో విలువైన భూ రికార్డుల మెయింటెనెన్స్ కు నక్ష ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. భూ యజమానుల సంపూర్ణ భద్రతకు అహుడ ముందడుగు శుభపరిణామమని ఆయన చైర్మన్ టిసి వరుణ్ ను అభినందించారు. కార్యక్రమంలో అహుడ మున్సిపల్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా వుంటా

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఇటీవల గుంతకల్లు పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు లాయర్ హేమాద్రిని గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ గా ఎంపిక చేయడం జరిగింది. ఇందుకు కృషి చేసి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాంను ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు నారాయణ లను పట్టణంలోని శ్రీ పరిటాల శ్రీరాములు కల్యాణమండపం నందు కుటుంబ సమేతంగా లాయర్ హేమాద్రి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన నియోజకవర్గం లో టీడీపీ పార్టీ కోసం 30, 40సంవత్సరాల నుండి ఎంతోమంది సీనియర్ నాయకులు కష్ట పడి పని చేశారు. కచ్చితంగా వారందరిని గుర్తు పెట్టుకుని వారికీ న్యాయం చేస్తామని గుమ్మనూరు జయరాం తెలిపారు. అదేవిదంగా నారా చంద్రబాబు నాయుడు తనని పార్టీ లో చేర్చుకునేటప్పుడు ఈ 5సంవత్సరాలతో మన రాజకీయం అయిపోలేదని నువ్వు నాతో రాజకీయం చేస్తున్నావు నా కొడుకుతో కలిసి నీ కొడుకు రాజకీయం చేస్తాడని అన్నారని, కాబట్టి పార్టీ కోసం అందరం కష్టపడి పని చేద్దాం రాబోయే రోజుల్లో కూడా కష్టపడిన వారిని గుర్తించి ఇంకా ఎన్నో పదవులు వున్నాయి. అవన్నీ వారికిచ్చి గౌరవిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. కష్టపడిన వారిని పక్కకుపెట్టి వారు పార్టీకి దూరం అయ్యే విదంగా చేయడం తనకు రాదని, అందర్నీ కలుపుకుని పోయి పార్టీ ని ఇంకా బలోపేతం చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్య సంరక్షణ, విద్యపై అంగన్వాడీలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య సంరక్షణ, బాల్యారంభ విద్యపై అంగన్వాడీ టీచర్లకు 120 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తోందని, అంగన్వాడీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 1 ఈశ్వరప్ప, మండల విద్యాశాఖ అధికారిని 2 రమాదేవి తెలిపారు. పట్టణంలోని రెండో వార్డ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్ కోర్సు శిక్షణలో భాగంగా 6 రోజుల ఆన్లైన్ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు మంగళవారం మొదటిరోజు లాంచనంగా ప్రారంభించారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు బాల్య సంరక్షణ, విద్యపై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మూడేళ్ల వయస్సు నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు విద్యను ఎలా బోధించాలి అన్న అంశంపై దిశా నిర్దేశం చేశారు. దీంతో భవిష్యత్తులో చిన్నారులు చదువులో మెరుగ్గా రాణించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత కుమారి, డి ఆర్ పి లు సంజీవ్ కుమార్, వెంకటేశులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# వడదెబ్బ సోకకుండా రాకెట్ల గ్రామస్తులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు మండుతున్నాయని, వడ దెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ , హెల్త్ సూపర్వైజర్ శేఖర్ మంగళవారం రాకెట్ల గ్రామంలో వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయట ఎండలో తిరగరాదని చెప్పారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కడికైనా వెళ్లేటప్పుడు తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని, నల్లటి దుస్తులు ధరించరాదని గుర్తు చేశారు. కాలికి చెప్పులు, తలకు టోపీ లేదా తలపాగా ధరించి బయటికి వెళ్లాలని సూచించారు. ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని గుర్తు చేశారు. గ్రామంలో వడదెబ్బ అవగాహన ర్యాలీ నిర్వహించి, వడదెబ్బ కు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నందు అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ జ్ఞానజ్యోతి మొదటి రోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు మల్లారెడ్డి, హరి ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ప్రసాద్ ఆధ్వర్యంలో మొదటిరోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 3-6 సంవత్సరాల పిల్లలో పునాది అభ్యసన ఫలితాలు మెరుగుపర చడానికి, అంగన్వాడి టీచర్ల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడం, ప్రీ స్కూలు పిల్లలను పాఠశాలలకు సంసిద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మైన్ అంగన్వాడీ సెంటర్ కార్యకర్తలు, ఆర్పీలు ఫక్రుద్దీన్, మోహన్ రాజు, వై. మహేష్ బాబు, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే ఓబులాపురం సమీపంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు మంగళవారం సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కు ఉదయం నుంచి కుంకు మార్చన, గంగ పూజ, గోపూజ, ప్రత్యేక హెూమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు లు తీర్చుకున్నారు.

# చిన్నారికి నిప్పు పెట్టిన చిన్నారులు

## - గురుగుంట్ల లో ఘటన - అంగన్వాడి కేంద్రంలో నిర్లక్ష్యం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం గురుగుంట్లలో అత్యంత ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. శివలక్ష్మి అనే చిన్న ఐదేళ్ల చిన్నారిపై అంగన్వాడీ కేంద్రానికి వారి తల్లిదండ్రులు పంపించగా మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం తోటి విద్యార్థులు చిన్నారి వేసుకున్న డ్రస్ కు నిప్పు పెట్టారు. దీంతో ఆ చిన్నారికి తీవ్ర గాయాలు అవ్వడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుత మా చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

భవన నిర్మాణ కార్మికులు, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, కుమ్మరి ,కమ్మరి, స్వర్ణంలో పనిచేసే కార్మికులు, తోపుడు బండ్ల, వీధి వ్యాపారస్తులు, గుర్తించాలని తెలిపారు. ఉపాధా హామీ పథకంలో పనిచేసే కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డుల నమోదుకు అర్హులు తెలిపారు. మధ్యాహ్న భోజనం కార్మికులందరినీ కూడా అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని ఎంతమందో అర్హులు ఉన్నారో డీఈఓ జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికులను, అంగన్వాడి కార్మికులను కూడా నమోదు చేయాలని ఆదేశించారు. చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు నంబరు యూనివర్సల్ అకౌంట్ నంబర్ కార్డు జారీ చేస్తారని, ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ఇందులో నమోదైన ప్రతి కార్మికుడికి ఏడాది పాటు ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ప్రయోజనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంపై విస్తృతంగా అయా శాఖల హెచ్ఓడీలు అవగాహన కార్యక్రమాలు చేపటాల ఓని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డిఆర్డిఎ పిడి నరసయ్య, ఇండస్ట్రీ జిఎం నాగరాజు, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, గ్రామ వార్డు సచివాల యాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖఅధికారులు పాల్గొన్నారు.

# మెప్మాలో అక్రమాలకు చెక్..

▸▸ మొదటి పేజీ తరువాయి

మెప్మా హెచ్ కి ప్రొఫైలింగ్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ లో పొదుపు సంఘాల సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారు. సభ్యుల ఆధార్తో అనుసంధానమై పేర్లు, సంఘాల్లో వారు చేరిన తేదీ, విద్యా అర్హత, కులము, పిల్లలు, వైకల్యం, గ్యాస్ కనెక్షన్ ప్రభుత్వ పథకాల్లో ఎంతమంది లబ్ది పొందారు? బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు, జీవనోపాధి, వృత్తిపరమైన నైపుణ్యం నెలసరి ఆదాయం, వ్యక్తిగత పొదుపు వివరాలు నమోదు చేసి ఉన్నారు. అలాగే సంఘం సభ్యురాలు కుటుంబంలోని వ్యక్తుల విద్యా అర్హతలు. పారిశ్రామికంగా అభివృద్ధికి ఉన్న అవకాశాలు, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల కోసం రుణాలు ఆవశ్యకత, కుటుంబ సభ్యుల్లో నిష్టాతులు ఉంటే ఆ వివరాలను కూడా యాప్ లో నమోదు చేస్తారు. అంతేకాక పొదుపు రుణాలు, వడ్డీ చెల్లింపులు, మాఫీలు, నెలవారి సమావేశాలు అప్లోడ్ అవుతాయి. రుణాలు చెల్లింపుల్లో సక్రమంగా ఉన్న గ్రూపులకు ప్రాధాన్యత ఇస్తారు. ఇందుకోసం మెప్పుకోరు ప్యాకింగ్ వ్యవస్థలు అందుబాటులోకి తేనున్నది. సభ్యుల వ్యక్తిగత ఖాతాలకే నగదు జమ చేయడం ద్వారా మామూలు బెడద కూడా ఉండదు. ఈ యాప్ లో ఒక్కో సభ్యురాలికి ఒక్కో గుర్తింపు సంఖ్యను ఇస్తారు.

## ఆర్థిక స్వావలంబనకు అవకాశం...విశ్వ జ్యోతి, మెప్మా పీడీ

సర్వే ద్వారా యాప్ లో పొదుపు సంఘాలు, సభ్యుల సంపూర్ణ వివరాలు నమోదు అవుతాయి. క్రమబద్ధమైన సమావేశాలు, పొదుపు, అంతర్గత అప్పులు, చెల్లింపులు, పుస్తక నిర్వహణతో సంఘాల వలోపేతంతో పాటు ఆర్థిక స్వావలంబనకు అవకాశం ఉంటుంది. ఎలాంటి అక్రమాలకు అవకాశం ఉండదు.

## కడదరకుంటలోని సర్వేనెంబర్ 27 ను పరిశీలించిన అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి వినూత్న

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని సర్వే నంబర్ 27 విస్తీర్ణం 10.99 ఎకరాల భూమి దళితులు, కురుబలు మధ్య భూమి వివాదాస్పదంగా మారడంతో పొలం దున్నడానికి కురుబలు, అడ్డుకోవడానికి దళితులు ఇరువురి మధ్య భూ సమస్య వివాదాస్పదంగా మారి పరస్పర వివాదం చిలికి చిలికి గాలివానగా మారడంతో మంగళవారం రోజున అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి.వినూత్న రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించారు. అనంతరం భూ సమస్య ను ఇరు వర్గాలు వాదన విన్నా అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి వినూత్న పూర్వపరాలను (రికార్డులను) పరిశీలించి అర్హత మేరకు సమస్య పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని ఆమె అన్నారు.



**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT - TENDER NOTICE.**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 348 to 356 / 2024-25/General Funds/EE/TO |
| 2. | Scope of Work | Engaging of hire Tractors for door to door garbage collection |
| 3. | No. of Works | 9Nos. |
| 4. | Estimate Cost Ranging | Rs. 8.70 to 22.60 |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner
Municipal Corporation, ANANTAPURAMU

# ఎస్ఈ సంపత్ కుమార్ బదిలీ నిలుపుదల చేయండి

### మాజీ మంత్రి శైలజనాథ్ డిమాండ్



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్పీడీసీఎల్ అనంతపురం సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ బదిలీని నిలుపుదల చేయాలని, వైసీపీ నేత మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి సంబంధించిన సంపత్ కుమార్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉండడమే కాకుండా విధి నిర్వహణలో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఎటువంటి ఆరోపణలు లేకపోయినప్పటికీ కొందరి ప్రయోజనాల కోసం సంపత్ కుమార్‌ని బదిలీ చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండదండలుగా ఉంటామని పదేపదే చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ఈ బదిలీ వ్యవహారం ద్వారా స్పష్టం అవుతోందని తెలిపారు. సంపత్ కుమార్ కిందిస్థాయి స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి ఎస్ ఈ వరకు వచ్చారన్నారు. వివిధ కారణాలవల్ల తెలంగాణకు బదిలీ చేసి సంపత్ కుమార్ జీవితంతో ఆడుకున్నారని చాలా రోజులు ఆయన ఉద్యోగానికి వెళ్లకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కోర్టు ఆదేశాలతో తిరిగి ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన తర్వాత అతి కష్టం మీద అనంతపురానికి పోస్టింగ్ తీసుకున్నప్పటికీ, కొందరు పెత్తనం చలాయించి సంపత్ కుమార్ ను వేధింపులకు గురి చేసి బదిలీ చేశారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారుల తీరును ఖండించారు. దళిత సామాజిక వర్గం అన్నిచోట్ల అనచివేత గురి అవుతోందని ఈ విషయంలో రాజీ పడే యొక్క శక్తి లేదని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఎక్కడ తప్పులు చేయకపోయినప్పటికీ సంపత్ కుమార్ పై వేధింపులతో బదిలీ చేయడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. సామాజిక చైతన్యం ఉన్న సంపత్ కుమార్ సమైక్యాంధ్ర ఉద్యమంలో ఈ ప్రాంత ప్రయోజనాల కోసం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పనిచేశారని గుర్తు చేశారు.

## సూర్య దేవుని హుండీల ఆదాయం రూ.85,177వేలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం సూర్య దేవాలయంలో వెలసిన సూర్యదేవునికి రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తాదులు హుండీల్లో సమర్పించిన నగదు కానుకలను లెక్కించినట్లు సమూహ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం దేవాలయానికి వచ్చిన భక్తులు రెండు హుండీల్లో స్వామికి సమర్పించిన నగదును మంగళవారం గవి మఠం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్, దేవాదాయ శాఖ తనిఖీ అధికారిని రాణి పర్యవేక్షణలో లెక్కించినట్లు తెలిపారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి, సమితి ప్రతినిధి మహేంద్ర గౌడ్, బూదగవి గ్రామస్తుల సమక్షంలో ఆలయంలోని రెండు హుండీలను తెరచి లెక్కించగా రూ.85,177 వేలు ఆలయానికి ఆదాయం సమకూరిందని దేవాలయ కార్యనిర్వాణాధికారి వెల్లడించారు. ఈ మొత్తం 2025 ఫిబ్రవరి 18వ తేదీ రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు రెండు శాశ్వత హుండీల్లో నగదును ముడుపుల రూపంలో స్వామికి సమర్పించగా ఆదాయం సమకూరినట్లు సమూహ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. హుండీల లెక్కింపుల్లో దేవదాయ శాఖ సిబ్బంది నాగరాజు, పురుషోత్తం, శివ స్వాములు, బూదగవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంకు హాజరైన శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియప్ప కుమార్తె కర్ణాటకలోని హుబ్లీ లో నూతన గృహ ప్రవేశంకు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు హాజరు అయ్యారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేలూరి మరియప్ప ఆహ్వానం మేరకు విప్ కాలువ హాజరై వారికీ అభినందనలు తెలియచేశారు.



# నేనే అవినీతి సుందర్.. టచ్ చేసి చూడు!!

**ఆ.. రూ 70కోట్ల " 373 "సర్వేనెంబర్" లో కూటమి నేతాధికారులకు పంపకాలా?**




**ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్ :** అక్రమాస్తులు వెనకేయడంలో, అవినీతి చేయడంలో ఆ సుందర్ సరిలేరు నాకెవ్వరు అంటున్నాడు. తనను టచ్ చేయాలన్న దమ్ము ఉండా లని, తాను సంపాదించిన అక్రమ సొమ్ములో ఎందరికో తన వైపు నిఘా లేకుండా ఉన్నతంగా పంపకాలు చేస్తున్నానంటూ అవాక్కులు, కారు కూతలు మొదలుపెట్టాడట. ఫలితం ప్రభుత్వానికి పలువురు ఉన్నత నిజాయితీ అధికారులకు నిందలు. ఏపీలో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలగాలన్నా, సంక్షేమ పథకాలు దిగ్విజయంగా ప్రజలకు అందాలన్నా. ఖజానా ఉండాల్సిందే. ఆ ఖజానా పలు రకాలుగా ప్రభుత్వానికి చేరాల్సి ఉంది. అయితే ప్రభుత్వంలోని కొన్ని లొసుగులను పట్టుకున్న దర్యాప్తు, నిఘా సంస్థలకు చెందిన కొందరు ఉన్నతాధికారులు మొద్దు నిద్ర నటిస్తూ తిన్నింటి వాసాలు లెక్కబెడుతున్న కారణంగా ప్రభుత్వం దరి చేరాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది. అందులో ఇది ఓ కారణం "నేటి దినపత్రిక సూర్య" ఎంతో సాహసోపేతంగా కడప జిల్లాకు చెందిన ఓ సబ్ రిజిస్టర్ అక్రమ ఆస్తులు, అవినీతి బాగోతాలను అందరికీ తెలిసేలా జనవరి 17, 2025న "ఆ సబ్ రిజిస్టర్ లక్కీ భాస్కర్" అంటూ ఓ కథనాన్ని అనంతపురం జిల్లా ఎడిషన్‌లో ప్రచురించాము. ఈ కథనం అప్పట్లో పక్కా ఆధారాలతో ప్రచురించడంతో ఎంతో చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 373, 4.70 ఎకరాలను లేని భూమిని తనకు సంబంధం లేని భూమిని ఓ మతపెద్దకు రిజిస్ట్రేషన్ కానిచ్చేసి ఏకంగా ఆ సుందర్ ఒకటి కాదు రెండు కాదు రూ. 70 కోట్లు మేశాడన్న విషయాన్ని తెలియజేశాము. అయితే ఏపీ ఇంటెలిజెన్స్ విభాగం ఈ కథనానికి సంబంధించి ఆధారాలతో కూపి లాగిందని తెలిసింది. అందుకు 'మేజర్ న్యూస్' సభ్యులు ఎంతో సంతోషపడ్డాము. అయితే ఏం జరి గిందో ఏమో మళ్లీ ఆ అవినీతి అధికారి దిశగా చర్యలకు వెనకడుగు పడింది. దీంతో

**కారు కూతలతో నిఘా, దర్యాప్తు నిజాయితీకి మచ్చ**

**విచారిస్తే ఎందరినో ఊసలు లెక్క పెట్టించనున్న తప్పుడు రిజిస్ట్రేషన్ ఆ అవినీతి సబ్ రిజిస్టర్ అక్రమాస్తులు టచ్ చేసేదెవ్వరు?**

**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించాలంటున్న ఓ మత పెద్ద**







మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య మరో కథనాన్ని జనవరి 25, 2025న 'మిషన్ సుందర్' అంటూ అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను పొందుపరుస్తు ప్రచురించాము. అయితే ఈ కథనంపై కూడా రాష్ట్రస్థాయి లోని దర్యాప్తు,నిఘా సంస్థ అధికారులు విచారణ చేసి ఆ అవినీతి అధికారి అక్రమాస్తులను జప్తు చేస్తారని భావించాము. అయితే మేజర్ న్యూస్ అనుకున్నది ఒకటైతే అవినీతి సుందర్ చెప్పేదే జరుగుతుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఆ సుందర్ బాహ్య ప్రపంచంలో ఏం మాట్లాడుతున్నాడంటే... పాపపు సొమ్ము పంపకాలంటూ ఉన్నతాధికారులపై నిందలు ఆ సర్వే నెంబర్లో ఆ తప్పుడు రిజిస్ట్రేషన్ కారణంగా ఆ సబ్ రిజిస్టర్ సంపాదించిన రూ, 70 కోట్ల లో ఏపీలోని దర్యాప్తు, నిఘా సంస్థల పలువురు ఉన్నతాధికారులకు రూ, కోట్లలోనే తన జోలికి రాకుండా పంపకాలు చేశానంటూ ఆ అవినీతి సుందర్ పలువురి వద్ద ప్రస్తావించడం చూస్తుంటే పలు అనుమానాలు కలుగుతున్నాయి. నిజంగా ఆ అవినీతి సుందర్ దర్యాప్తునిఘా సంస్థల అధికారులకు మామూళ్లు ఇచ్చాడా, అందువల్లేనా ఆయన గురించి తెలిసిన చర్యలకు వెనుకడుగు వేస్తున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మరి ఈయన ఎవరెవ్వరి ఉన్నతాధికారులకు మామూళ్లు ఇచ్చాడు అన్నది కూటమి ప్రభుత్వంలోని పెద్దలకే తెలియాల్సి ఉంది. మరో ఆసక్తికరమైన కథనంతో ఈ అవినీతి సుందర్ అక్రమాస్తులను ఒక్కొక్కటి వెలుగులోకి తెచ్చేందుకు 'మేజర్ న్యూస్' ప్రయత్నిస్తుందని పాఠకులకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

## విద్యుత్ శాఖలో

# వేధింపుల పర్వం

**ఉద్యోగులను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్న మహిళ ఉన్నతాధికారిని**

**తీవ్రమైన ఆరోపణలు వచ్చినా పట్టించుకోని ఉన్నతాధికారి**

**మామూళ్ల మత్తులో తూగుతున్న నేపథ్యంలోనే ఇలాంటి వ్యవహారమని తీవ్ర విమర్శలు**

**కేవలం ఎనిమిది గంటల లేబర్ చట్టానికి వ్యతిరేకంగా 12 గంటలు పనిచేయాలని హుకుం**

**తీవ్ర ఆవేదన చెందుతున్న ఉద్యోగులు**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఏపీ ఎస్పీడీసీఎల్ లేబర్ చట్టానికి మరోసారి తూట్లు పై అధికారులు పట్టించుకోని వైనం నిద్ర వ్యవస్థలో ఉన్న ఉద్యోగ కార్మిక నాయకులు రాయదుర్గం ఈ ఆర్‌ఓ ఏఏఓ గా పనిచేస్తున్న అలివేలు అరుణిమ క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల వేధింపులకు గురిచేస్తుంది. రెవిన్యూ క్యాషియర్లుగా పనిచేస్తున్న వారు ప్రొద్దున్నే ఐదు గంటలకి ఫీల్డ్ లో ఉండాలని సాయంకాలం ఐదు గంటల వరకు ఫీల్డ్ లోనే కలెక్షన్ చేయాలని, 5:00 ఏఎంటు 5పీఎం పనిచేయాలని హుకుం? దీనితోపాటు 5:00 ఏ ఎం కె ఫీల్డ్‌లో నీపిక్ వాట్సప్ చేయాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటానని భయభ్రాంతులు చేస్తా ఉన్నది. ఇది సాధ్యమేనా అని ఉద్యోగస్తుల్లో భయాందోళన. ఒకవేళ ప్రొద్దున 5:00 ఏ ఎం కి ఫీల్డ్ లో ఉండాలంటే రాత్రి మూడు గంటలకి లేచి క్యారియర్ కట్టుకొని బస్టాండ్ కు వెళ్లిన బస్సులు ఉంటాయా, ఈ ఏ ఏ ఓ అరుణిమ అర్థం అర్థం కాని మాటలతో, పనితో క్రింది స్థాయి ఉద్యోగులకు నాన్న కష్టాలు పెడతా ఉన్నది. ఇదేవిధంగా ఈమె ముందు అనంతపురం ఈ ఆర్వో వెస్టులో పనిచేసేటప్పుడు 8:00 ఏ ఎం టు






8 పీఎం అని అందరికీ మెమో ఇచ్చినది కానీ పై అధికారులు దానిపైన ఏ విధంగా స్పందిచలేదు, ఒక ప్రక్క ఈమె ఆఫీసుకే రాదు. ఈమె ఈమె భర్తతో చీరల వ్యాపారం చేసుకుంటూ నిమగ్నమై ఆఫీసుకు పట్టించుకోకుండా ఉండేది. ప్రస్తుతము కూడా రాయదుర్గం ఈ ఆర్‌ఓకి వారానికి ఒకరోజు ఆఫీస్ కి వచ్చి అది కూడా మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి రెండు గంటలకే వాపస్ కావడం ఉద్యోగంలో చర్చనీయాంశంగా మారినది. ఇవన్నీ తెలిసి కూడా పై అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రతిరోజు 12 గంటలు డ్యూటీ చేయాలంటే లేబర్ ఆక్ట్ కి తూట్లు పొడిచినట్టే. అనంతపురం జిల్లా లేబర్ ఆఫీసర్ దీనిపైన క్షుణ్ణంగా విచారణ చేయాలని, అనంతపురం పవర్ హౌస్ ఏపిటిఎస్ వారు కూడా విచారణ చేపిస్తే బాగుంటుందని ఉద్యోగాల్లో చర్చ. ఈమె 5:00 ఏఎం టు 5 పీఎం చేయమంటే ఏకార్మిక నాయకుడు కూడా స్పందించకపోవడం హాస్యాస్పదంగా మారినది. అంటే కార్మిక నాయకులు నిద్ర వ్యవస్థలో ఉన్నట్టు అర్థమవుతున్నది. ఇంతకుముందు ఈ ఆర్ వో వెస్ట్ లో పని చేసేటప్పుడు 8 ఏఎం టు 8 పీఎం అని ఆర్డర్ మెమోని జారీ చేసినది, దీనిపై ఎవరైనా లేబర్ కోర్టు కి వెళ్ళారంటే ఈమె సస్పెండ్ తథ్యా మని ఈ ఇక ముందే ఉన్నత అధికారులు తెలిపినారు కానీ మరోసారి 5:00 ఏఎంటు 5:00టు అని రెవెన్యూ క్యాషియర్లను సతాయించడం ఎంతవరకు సబబని ఉద్యో గులలో ఆవేదన.

## సర్పంచ్‌కు సన్మానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పర పల్లి పంచాయతీలోని సంతు గురు రవిదాస్ కాలనీలో ఉండే దివ్యాంగులు రాసుకున్నది ఏమనగా! మా గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు మా వికలాంగులందరికీ ప్రతి ఇంటికి ఉచితంగా నీటి కుళ్లాయిలు ఏపించారు. అంతేకాకుండా ఇంటి గుత్తలు కూడా పంచాయితీ నుంచి ఫ్రీగా ఇప్పించడం జరిగింది. సర్పంచ్ గా ఎన్నికై నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా మా %్యూా% దివ్యంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ, అసోసియేషన్ తరపున అలాగే మా సంతు గురు రవి దాస్ కాలనీ తరపున సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు గారికి ధన్యవాదాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మరియు కార్యదర్శి రంగస్వామి ఇతర వికలాంగులు శంకరప్ప, తిరుపాలు, కదిరప్ప పాల్గొన్నారు

## అమెరికా వైద్య బృందం చికిత్సలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా త్వరిత చికిత్స కేంద్రంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా అమెరికాకు చెందిన క్యూర్ ఇంటర్నే షనల్ ట్రస్ట్ ట్రైనర్ ప్రముఖ కే టి వి.వైద్య నిపుణులు బ్రూస్ స్మిత్ సందర్శిం చారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణ స్వామి, సర్వజన వైద్యశాల ఆర్థో విభాగాధిపతులు, డి ఈ ఐ సి మేనేజర్ రజిత మరియు సిబ్బంది, అనంతపురం క్యూర్ ఇండియా సిబ్బంది కలిసి సాదరముగా ఆహ్వానించారు. తదుపరి చిన్నారుల తల్లిదండ్రులకు వంకర పాదాలపై అవగాహన కల్పిచడంతో పాటు సిబ్బందికి మెరుగైన సూచనలు ఇచ్చారు . తదుపరి డి ఈ ఐ సి లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. 2018 సంవత్సరం నుండి ఇప్పటి వరకు క్యూర్ ఇండియా సంస్థ ద్వార వంకర పాదాలు గల 78 మంది పిల్లలకి డి.బి స్ప్లింట్స్ ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ సతీష్ డాక్టర్ గౌస్, డాక్టర్ స్వాంతన, మరియు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం అధికారి డాక్టర్. జి. నారాయణస్వామి, డిఈఐసి మేనేజర్ డి. రజిత ఆధ్వర్యంలో డాక్టర్ బ్రూస్ స్మిత్‌కి సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో క్యూర్ ఇండియా సిబ్బంది శ్రీమతి మైన, కరుణ, డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో నిర్వహిస్తున్న ఆదార్ క్యాంపులను అన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదార్ క్యాంపులు 18,19 తేదీలల్లో ఏ.నారాయణపురము పంచాయితీ -3, ఆలమూరు, కందుకూరు పంచాయితీల్లో, 20,21 తేదీలల్లో కురుగుంట, నరసనాయుని కుంట, ఉప్పరపల్లి పంచాయతీలు, 24,25 తేదీలల్లో కక్కలపల్లి,ఆకుతోటపల్లి, చియ్యేడు పంచాయితీలు, 25,26 తేదీలల్లో ఏ.నారాయణపురము -5,అనంతపురము రూరల్ -1, తాటిచెర్ల గ్రామ పంచాయితీల్లో, 27,28 తేదీలల్లో రుద్రంపేట 1,2,3,4, అనంతపురము రూరల్ -2, కామారుపల్లి గ్రామాలల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజీవ్ కాలనీలో పంచాయితీలో ఈనెల 18 నుండి 19 వరకు,మరలా 24 నుంచి 28 వరకు వరుసగా ఆదార్ క్యాంపులు జరుగుతాయని ఇన్‌చార్జ్ ఎంపీడీవో తెలిపారు.

## పుట్టపర్తిలో వైభవంగా సహస్ర సాయీశ్వర లింగార్చన

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో అతిరుద్ర మహాయజ్ఞం సందర్భంగా మంగళవారం అష్టోత్తర శత సహస్ర సాయిశ్వర లింగార్చన కార్యక్రమం జరిగింది. మంగళవారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో అతిరుద్ర మహా యజ్ఞం ను పురస్కరించుకొని వేద పండితులు శివునికి అభిషేకం నిర్వహించారు. శ్రీ సత్యసాయి ట్రస్టు ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు శివలింగానికి అభిషేకం నిర్వహించారు. వేద పండితులు శివునికి అభిషేకం నిర్వహించిన అనంతరం ప్రశాంతి నిలయం నుంచి పుట్టపర్తి పట్టణంలోని పాత ఊరులో కల శివాలయం వరకు శివలింగాల ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించారు. వందలాది మంది దేశ విదేశీ భక్తులు పట్టణంలో జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి హారతి ఘాటు వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. హారతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 14 నుంచి ప్రారంభమైన అతి రుద్ర మహా యజ్ఞంలో భాగంగా మంగళవారం వేద పండితులతో పాటు శ్రీ సత్యసాయి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వేసవిలో నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూసే బాధ్యత అధికారులదే!!

### – అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల తాగునీటి సమస్య ల నివారణకై అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అధికారులకు సూచించారు. స్థానిక పట్టణం లోని ఆర్ అండ్ బి వసతి గృహంవద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ఎంపిడిఓ ల, ఆర్ డబ్ల్యూ ఎస్, పి ఆర్ శాఖల అధికారుల సమావేశం లో వారు మాట్లాడుతూ, వేసవి కాలం లో నియోజకవర్గం ప్రజలకు తాగునీటి సమస్య లు రాకుండా అధికారులు చూడాలన్నారు. ప్రజల తాగునీటి సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధికారులను హెచ్చరించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. . తాగునీటి సమస్యకు వచ్చిన నిధులను తాగునీటి కోసమే ఖర్చు చేయాలని, ఇతర పనులకు వినియోగించకూడదని అధికారులను ఆయన అదేశించారు .నియోజకవర్గం లోని ఉన్న ఐదు మండలాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్య కై ప్రజలు



రోడ్డెక్కితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పంచాయతీల్లో ఉన్న ప్రతి ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి శుద్ధ జల కేంద్రాలను వెంటనే పనిచేసేలా చేసి, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే రాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, పి ఆర్ శాఖ అధికారులు, మండల కన్వీనర్లు, జెడ్పిటిసి సభ్యులు, పాల్గొన్నారు.

## 20,21 తేదీల్లో సబ్సిడి రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బీసీ,ఈబీసీ, కమ్మ, రెడ్డి,క్షత్రియ, వైశ్య, బ్రహ్మణ,మేదర,కుమ్మరి శాలివాహన కుమ్మర, కాపు బలిజ, కాపు కార్పొరేషన్ల ద్వారా అనంతపురము రూరల్ మండలానికి మంజూరైన స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు కోసం ధరఖాస్తు చేసుకున్న యువతి,యువకులకు ఈనెల 20,21 తేదీలల్లో అనంతపురము ఎంపీడీవో కార్యాలయ భవనంలో ఇంటార్వులు బ్యాంకు అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటనాయుడు మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. ఇంటార్వులకు హాజరయ్యే లబ్దిదారులు కచ్చితంగా తమ వెంట సబ్సిడి రుణం కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న పేపరును, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ దృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ డ్యాక్సుమెంట్‌ను పరిశీలనకు తీసుకురావాలని ఆయన తెలిపారు. 20న అనంతపురము రూరల్ మండల ఎంపిడివో కార్యాలయ భవన్‌లో ఉదయం 10:30 గంటలకు అనంతపురము ఏడిబి ఎస్‌బిఐ బ్యాంకు అధికారుల సమక్షంలో ఏ.నారాయణపురము, అక్కంపల్లి, ఆలమూరు, చిన్నం పల్లి, కక్కలపల్లి, కక్కలపల్లి కాలనీ, కామారులప్లి, కాటిగాన్పి కాల్వ, కట్టకిందపల్లి, కొడిమి, కురుగుంట, రాచానుపల్లి, రాజీవ్ కాలనీ, రుద్రంపేట, సొములదొడ్డి, తాటిచెర్ల, నరసనాయనకుంట గ్రామాలకు చెందిన యువతి,యువకులు హాజరు కావాలని తెలిపారు. 21న ఏ.నారాయణపురం యూనియన్ బ్యాంకు అధికారుల సమక్షంలో ఏ.నారాయణపురము, రాజీవ్ కాలనీ, తాటిచెర్ల, నరసనాయునికుంట గ్రామాల యువతి యువకులకు, బ్యాంకు ఆఫ్ బరోడా రుద్రంపేట బ్రాంచ్ పరిధిలోని రుద్రంపేట పంచాయితీ ధరఖాస్తుదారులకు, చియ్యేడు, పూలకుంట, క్రిష్ణంరెడ్డిపల్లి ధరఖాస్తు దారులకు కెనరా బ్యాంకు చియ్యేడు, కందుకూరు పంచాయితీ ధరఖాస్తుదారులకు కందుకూరు కెనరా బ్యాంకు, అనంతపురము రూరల్ పంచాయితీ ధరఖాస్తుదారులకు కెనరా బ్యాంకు శారదానగర్, మన్నిల గ్రామ ప్రజలకు కెనరా బ్యాంకు టవర్‌క్లాక్, పాపంపేట పంచాయితీ ధరఖాస్తుదారులకు ఇండియన్ బ్యాంక్, ఆకుతోటపల్లి, ఉప్పరపల్లి, ఇటుకలపల్లి గ్రామాల ధరఖాస్తుదారులకు యూనియన్ బ్యాంకు ఎస్కేయూవర్సిటి, స్టేట్‌బ్యాంకు ఎస్కేయూ యూనివర్సిటిల బ్రాంచ్‌లో బ్యాంకు అధికారులు, మండల అధికారుల సమక్షంలో ధరఖాస్తు దారుల దృవపత్రాలు పరిశీలన జరుగుతాయని ఆయన తెలిపారు. తప్పనిరిసరిగా తగిన దృవపత్రాలతో ధరఖాస్తు దారులు హాజరు కావాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటనాయుడు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గుంజేపల్లి లో మంగళ వారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్లకు తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో గత మూడు రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిం చారు. ఆదివారం ధ్వజస్తంభ ఏర్పాటులో భాగంగా భగవదనుగ్రహ ప్రార్థన, ప్రత్యేక హెూమాలు పూజలు, రక్షాబంధన్ నము, ధాన్య , క్షీరావాసము, తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించారు. సోమవారం దేవాలయ ఆవరణలో వేద పండితుల ఆధ్వర్యంలో వేద పారాయణం, మూల మహా మంత్ర హెూమం, ప్రాణ ప్రతిష్ట, హెూమాలు, పూజలు, భక్తుల జయజయ నినాదాలు, మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ గరుడ దిల్వార్ ప్రతిష్ట మహెూత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమనీయ కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత మూడు రోజులుగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ ప్రతిష్ట, లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ మనోహర్, నారాయణస్వామి, చంద్ర, సురేంద్ర, నందా, తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా జ్యోతుల ఉత్సవం

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసాంభూది గ్రామంలో మంగళవారం వైభవంగా రత్నగిరి శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవార్లకు మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజుకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూల వ్యాపారి నారాయణప్ప తో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఘన స్వాగతం పలికారు, నారాయణప్ప ఇంటిలో అతిథులకు విందు ఏర్పాటు చేశారు.



# ఆరోగ్యశ్రీ రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు

**-ధర్మవరం నియోజకవర్గంలో మంత్రికి చెడ్డపేరు తేవద్దు**
**-ఆరోగ్యశ్రీ సిబ్బందికి సూచించిన మంత్రి వ్యక్తిగత సహాయకులు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు పొందే రోగుల పట్ల,సంబందీకులు పట్ల దురుసుగా ప్రవర్తించిన, విధులలో అలసత్వం వహించిన చర్యలు తప్పవని మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత సహాయకులు హరీష్ బాబు ఆరోగ్య మిత్రలకు సూచించారు.మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఆర్తో వార్డులో చికిత్స పొందుతున్న పోట్లమర్రి గ్రామానికి చెందిన కుమ్మర మదనాపు ఆదినారాయణను బిజెపి నాయకులతో కలిసి హరీష్ బాబు పరామర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకంలో రోగుల పట్ల కుటుంబీకుల పట్ల ఆరోగ్య మిత్రలు వ్యవహరిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సమయంలో ఆరోగ్య మిత్ర బాలాజీ వ్యవహరించిన దురుసు ప్రవర్తనపై హరీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత ఆరోగ్య మిత్ర జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవితో ఫోన్లో ఆరోగ్య మిత్ర వ్యవహార శైలిపై వివరణ కోరారు.ఆరోగ్య మిత్ర దురుసు ప్రవర్తన వల్ల, పత్రికలలో ఆరోగ్యశ్రీ అమలుపై వ్యతిరేకత వార్తలు వస్తే ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు



చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో ఇప్పటికే పలుమార్లు ఆరోగ్య మిత్రల పట్ల ఫిర్యాదులు అందాయని ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని విధులు నిర్వర్తించి ఆరోగ్యశాఖకు,మంత్రి సత్య కుమార్ యాదవ్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.మంత్రి వ్యక్తిగత సహాయకులు హరీష్ బాబు వెంట మండల బిజెపి కన్వీనర్ ఆకులేటి భాస్కర్,కావేటి మల్లికార్జున,డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ధర్మవరం పట్టణ బిజెపి అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, సాకే ఓబులేసు,పోతుకుంట రాజు,రాధాకృష్ణ, రామాంజనేయులు,చిన్న లింగమయ్య పెద్ద లింగమయ్య తదితరులున్నారు.

# చట్టాలపై మహిళలకు అవగాహన- టింబక్టు కలెక్టివ్



**రామగిరి మేజర్ న్యూస్:**-సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై చట్టపరిధిలో మహిళల హక్కుల గురించి అవగాహన సమావేశాన్ని ఏర్పాటుచేసిన మంగళవారం టింబక్టు కలెక్టివ్ ట మహాశక్తి సమైక్య, సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ , ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో కనగానపల్లి మండలం ముద్దుల చెరువు గ్రామం గురువారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ త్రాగుడు, గృహహింస, మహిళల అనారోగ్యాల పట్ల మహిళలకు అవగాహన కల్పించారు.మహిళల సమస్యల పరిష్కారం కోస మహాశక్తి సొసైటీ నీ సంప్రదించి పరిష్కార మార్గం వైపు ముందుకు వెళ్లాలని టింబక్టు కలెక్టివ్ మహిళా శక్తి సీఈవో రమీజా సిబ్బంది పేర్కొన్నారు.చట్టాలపై అవగాహన కల్పిస్తూ, హింసకు గురవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చునని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియజేయడం జరిగింది.ఉచిత న్యాయ సేవా సదస్సులో పాల్గొన్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ , హాజరు కాగా,పాలకవర్గ కమిటీ సభ్యులు అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. రామగిరి టింబర్ కలెక్టివ్ మహిళా శక్తి సొసైటీ సిబ్బంది ఈ ఉచిత న్యాయ సదస్సులో పాల్గొన్నారు.

## బాల్యదశ నుండి విద్యాభ్యాసం బలోపేతం కావాలి

**-అంగన్వాడీ కార్యకర్తల శిక్షణలో యంఈఓలు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** పిల్లల్లో బాల్య, పునాదిదశ నుండి విద్యాభ్యాసం బలోపేతం కావాలని మండల విద్యా శాఖ అధికారులు చాముండేశ్వరి,సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జ్ఞాన జ్యోతి కార్యక్రమం భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా యం ఈ ఓ లు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 అమలు లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యా సంస్థల సహకారంతో జ్ఞానజ్యోతి పేరుతో అంగన్వాడీ కార్యకర్తలకి 120 రోజులపాటు వివిద రకాల శిక్షణలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా మొదటగా అరురోజుల ఈ శిక్షణ ఉందన్నారు. ముఖ్యంగా పూర్వ బాల్యదశ నుండి విధ్యాపట్ల ఆవశ్యకతను కల్పించేలా ఆటపాట కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు గా తీర్చిదిద్దాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్య ను అందించేందుకు సమీప పాఠశాలలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు. ఈ శిక్షణ లో పలు అంశాలపై జిల్లా రీసోర్చ్ పర్సన్స్ నాగేశ్వరయ్య, నాగశేషణ,రామ సుబ్బారెడ్డిలు క్షుణ్ణంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి, సరళ, ఐసీ డీఎస్ సూపర్వైజర్ దేవమణి బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు. సీఆర్పీలు సునీత, వెంకట రమణ, గోవింద రెడ్డి ,ఆపరేటర్ చంద్రయ్యలతో పాటు సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## వైద్య సేవలను పరిశీలించిన స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,,** వైద్య ఆరోగ్య శాఖ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ , అనంతపురం జిల్లా పర్యటన లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలుపరుస్తున్న వివిధ ఆరోగ్య సేవలకు సంబంధించి వాటి అమలుతీరును పట్టణంలోని ఆదిమూర్తి నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ల్యాబ్ టెస్టులకు సంబంధించి నిర్వహించు రికార్డులను ,అలాగే హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంకు సంబంధించిన రిపోర్ట్స్ ను ,అలాగే ఓపి సేవల వివరాలను మరియు మాతా శిశు సంరక్షణ సేవలు కు సంబంధించిన సేవలు గురించి అక్కడ సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు, అనంతరం" రుద్రంపేట" లో ఉండే విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించి అక్కడ నిర్వహించే వైద్య పరీక్షలు మరియు గర్భిణీ స్త్రీలకు అందించు వైద్య సేవలు గురించి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కు తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం జిల్లా వైద్య శాక కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాక అధికారి డా ఈ బి దేవి తో పలు వైద్య సేవలు గురించి చర్చించడం జరిగింది .ఫీల్డ్ సందర్శనలో అడిషనల్ డైరెక్టర్ తో పాటు , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి " డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం , కిషోర్, ఫణి, మొదలగు వారు పాల్గొన్నారు.



## ఖైదీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**ధర్మవరం, మేనేజర్ న్యూస్** ధర్మవరం సబ్ జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్యదవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. బ్యారెక్స్లు, వంటగదిని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని ఖైదీలకు వడ్డించాలని, అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ జైలర్కు సూచించారు. ఎవరికైన న్యాయవాది లేకపోతే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలర్ బ్రహ్మంరెడ్డి. న్యాయవాదులు బాలసుందరి, బిల్లేరవి, పారాలీగల్వలంటీర్ఖ్వామర్బాషా, సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యర్యంలో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ నందు జరిగిన జిల్లా జయభేరి కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్ర కోటి సదా శివం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ ఆహ్వానం మేరకు పట్టణంలోని ఆయన స్వగృహం నందు తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కు ఘనంగా పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే గతంలో రుద్ర కోటి సదా శివం తిరుపతి బీసీ సెల్ అధ్యక్షులుగా పని చేసి మంచి సేవలు అందించడం పట్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజి నేయులు, డైరెక్టర్ ఆదినారాయణ, సాధికార కమిటీ డైరెక్టర్, ఆనంద్, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, నియోజక వర్గ డైరెక్టర్ త్యాగరాజు, మాజీ వార్డు మెంబర్ నాగరాజు, బ్యాంక్ రామకృష్ణ, స్టూడియో త్యాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల శిక్షణ తరగతులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం జరిగిన అంగన్వాడి టీచర్లకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న డీఈఓ ప్రసాద్ బాబు తో కలిసి పరిశీలించారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులపాటు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని కూడేరు హైస్కూల్లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని తెలియజేశారు. అలాగే డీఈవో ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ శిక్షణ అంగన్వాడీ టీచర్లకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, ఎంఈఓ వన్ మహమ్మద్ గౌస్, ఎంఈఓ 2 సాయి కృష్ణ, రిసోర్స్ పర్సన్ లు ప్రసాద్, ఆనంద్ నాయక్, రమణ, ప్రసాద్ మరియు సిఆర్పిలు శివ, రమణ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మరథోత్సవాలకు ఎమ్మెల్యే, ఎంపీలను ఆహ్వానించిన లేపాక్షి ఆలయ చైర్మన్





**హిందూపురం మేజర్ న్యూస్:**-ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాప నాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో 25-02-2025 నుండి 01-03-2025 వరకు జరిగే మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం,రుద్ర, చండియగం, బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని మంగళవారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వారి కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి, తెలుగుదేశం నాయకులు దుర్గ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



అగళి మేజర్ న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఇదివరకే ఆన్ లైన్ లో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు సంబంధించి బిసి, ఈబిసి, కమ్మ, రెడ్డి,క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, మేదర,కుమ్మరి, శాలివాహ న , కాపు బలిజ కులములో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు 20వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కర్ణాటక బ్యాంకు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, మేనేజర్ల సమక్షములో ఇంటర్వ్యూలు నిర్వహిం చబడునని ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. కావున ఈ ఇంటర్వ్యూలకు హాజరగు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తు ఫారంతో పాటు, మీ మీ ఒరిజినల్ ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రము,ఆదాయ ధ్రువీకరణ పత్రము,బ్యాంకు పాసు పుస్తకంతో హాజరు కావలసిందిగా ఎంపీడీవో యా ద వేంద్ర కోరారు.

## ఏపీలో గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు.. దరఖాస్తులు ప్రారంభం

హిందూపురం మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26కు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు మొదలయ్యాయి. మార్చి 15 వరకు అప్లై చేసుకోవచ్చు. బాలురకు 1,340, బాలికలకు 1,340 సీట్లు భర్తీ చేస్తారు. టెన్త్ పాసైన, ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్న వారు అర్హులు. 31-8-2025 నాటికి వయసు 17 ఏళ్లకు మించరాదు. కుటుంబ వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలి. ఏప్రిల్ 20 న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

## ఆర్డిటి సహకారంతో భూ అభివృద్ధి కార్యక్రమాలు



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామనపల్లి గ్రామంలో నిరుపేద రైతులకు చెందిన పొలాల్లో జెసిబి తో మంగళవారం భూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆర్ డి టి సంస్థ ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు తెలిపారు. ఈ క్రమంలో రైతుల భూము ల్లో రాళ్లు ముళ్ళ కంపులు పిచ్చి మొక్కలు జెసిబి లతో తొలగించి సాగుకు యోగ్యంగా భూమి చదును చేసినట్లు ఆర్ డి టి సంస్థ ఏరియా టీంలీడర్ ఓబులేషు తెలిపారు. రామనపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు రఘుకుమార్, గంగాధర్, వైసీ రంగనాథ్, రంగనాథ్,చిక్కన్న,హనుమంతరాయ, దేవరాజప్ప, నరసింహోన్న, మోహన్ కృష్ణ,రాజశేఖర్, పవన్ తదితర సుమారు 42 మంది నిరుపేద రైతులు తమకు చెందిన భూములు నిరుపయోగంగా ఉన్నాయని సాగుకు పనికి రావని, ముళ్ళ కంపలు, కంప చెట్లు రాళ్లు ఉన్నాయని తమకు ఆర్థిక స్తోమత లేక పంటలు పెట్టలేకపోతున్నామని ఆర్డిటి సంస్థ వారికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు ఆర్ డి టి సంస్థ వెంటనే స్పందించి ఒక్కో రైతుకు చెందిన భూముల్లో సుమారు నాలుగు గంటలు జెసిబి తో భూమి చదును పనులు చేయిస్తున్నట్లు ఆర్ డి టి సంస్థ ఏరియా టీం లీడర్ ఓబులేషు తెలిపారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్ డి టి సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు సిబ్బంది నాగమణి, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలం మందలపల్లి గ్రామంలో గల బీసీ హాస్టల్ విద్యార్థి శత్రు సింహను అటెండర్ నాగేంద్ర విద్యార్థి చెంప మీద కొట్టి బూతు పదాలు వాడి అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర , సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర ఘటనను ఖండిస్తూ బాధిత విద్యార్థి కుటుంబాన్ని సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులతో ఘటన విషయం గురించి వివరణ తీసుకుని అనంతరం మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం మీరు ధైర్యంగా ఉండాలి అంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర.తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర తో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి కదిరి టౌన్ సెక్రటరీ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన పలువురు నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వైబి హళ్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పార్టీ ని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపాలోకి చేరారు.స్థానిక పట్టణంలోని ఆర్అండ్‌బి వసతి గృహం వద్ద మంగళవారం వైబి హళ్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు అదేవిధంగా 20 కుటుంబాలు వైసీపీ ని వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, టిఎన్ టి యూ సి అధ్యక్షుడు రాజు, రవీంద్ర రెడ్డి, నరసే గౌడ్, రంగనాథ్, కాంత, హనుమంత రాయప్ప, లక్ష్మి నరసింహోప్ప, చంద్ర, ఉమేష్, టైలర్ నారాయణప్ప, రాజన్న, కుమార్, మంజు, రామాంజి, తిమ్మప్ప, వేణు పాల్గొన్నారు.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**పరిగి మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సవితప్రభకర్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సర్వసభ్య సమావేశానికి ఇరిగేషన్ అధికారులు గైర్హాజరయ్యారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణా ప్రాంతల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై నిర్వహించే సమావేశానికి కొంతమంది అధికారులు రాకపోవటంతో మండల సర్వసభ్య సమావేశం కొద్దిసేపు దిక్కు లేకుండా పోయింది. కానీ ఇలా నామమాత్రంగా సమావేశాలు నిర్వహించడం ఎందుకని ప్రజా ప్రతినిధులు మండిపడుతున్నారు.గత మూడు సర్వ సభ్య సమావేశాలు నుంచి అధికారులకు సమస్యలు తమ ముందు పెట్టిన ఇప్పటివరకు అధికారులు సమావేశానికి గైర్హాజర్ కావడంతో ప్రజా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా ప్రతీసారి నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు రెవిన్యూ వ్యవసాయ ఆర్‌డబ్ల్యూఎస్ ఉపాధిహామీ విద్యాశాఖ వైద్య ఆరోగ్య శాఖ పశువైద్య శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపిం చారు.అదేవిధంగా మండల సర్వసభ సమావేశానికి సంబంధి ంచిన అధికారులు వాట్సాప్ గ్రూప్లో ఇన్విటేషన్ పంపిస్తు అది కూడా వాళ్లకు నచ్చిన మెచ్చిన ముగ్గురు విలేకరులకూ మాత్రమే పం పిస్తున్నారు. తిరుమార్చుకొవలని కొంతమంది విలేకరులు ప్రశ్నల వర్షం కురిపిం చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హసీనా సుల్తానా ఎంపీడీవో శ్రీధర్ వివిధ శాఖల అధికారులు జడ్పిటిసి శ్రీరాములు ఎంపీపీ సవితప్రభకర్ లక్ష్మీదేవి ఎంపీటీసీ మరుతిరెడ్డి సర్పంచ్ మరుతిరెడ్డి ప్రభాకర్, గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## వసతి గృహాల సిబ్బంది విద్యార్థులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

### – ఏబీసీ డబ్ల్యూ సుబ్బరాయుడు



హిందూపురం మేజర్ న్యూస్: వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఏ బి సి డబ్ల్యూ సుబ్బరాయుడు పేర్కొన్నారు.స్థానిక పట్టణంలోని వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సుబ్బరాయుడు పరిది లోని వసతి గృహ సంక్షేమ అధికారులకు, వసతి గృహములో పనిచేస్తున్న నాలగవ తరగతి సిబ్బందికి వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి వారి కార్యాల యము నందు మంగళవారం ప్రత్యేక సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారులకు , వసతి గృహములో పనిచేస్తున్న నాలగవ తరగతి సిబ్బందికి వసతి గృహము లోని విద్యార్థులతో వసతి గృహ సంక్షేమ అధికారులు, నాలగవ తరగతి సిబ్బంది స్నేహ పూర్వక ధోరణితో, విద్యార్థులను తమ స్వంత పిల్లల వలె చూసుకోవాలి, పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాదించ దానికి విశేష కృషి చేయవలెనని సూచించడం జరిగినది. విద్యార్థులను పాఠశాలకు తీసుకు వెళ్ళడం, తిరిగి వసతి గృహము నకు తీసుకు రావడంలో తగు జాగ్రత్తలు పాటించాలని, వసతి గృహము నందు విద్యార్థులకు రుచిగా శుచిగా భోజనం ప్రభుత్వము ఆదేశించిన విధంగా తయారు చేసి వడ్డించ వలేనని, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో వెంటనే స్పందించి దగ్గరలోని ఆసుపత్రికి తీసుకొని పోయి చికిత్స చేయించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి ఎమ్ .సుబ్బరాయుడు, వసతి గృహ సంక్షేమ అధికారులు సి. ఓబుల్ రెడ్డి, కె. సుధ, కె. సరస్వతి. ఏ. చిన్నయ్య బాబు, ఎస్. చాంద్ బాష వసతి గృహములో పనిచేస్తున్న నాలగవ తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠ శాల నందు మం గళవారం సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో సూపర్వైజర్ మమత అధ్యక్షతన పట్టణంలో అంగన్వాడి కార్యకర్తలకు ఎంఈఓలు చెన్నక్రిష్ణ, ఓబుళరెడ్డి సమగ్ర శిక్షణాధికారి అబ్దుల్ మాలిక్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జ్ఞాన జ్యోతి పథకంలో భాగంగా ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందని సిడిపివో తెలిపారు. శిక్షణలో ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంగన్వాడి చిన్నారుల పట్ల పద్రత కలిగి ఉండడం, ప్రతి బాలిక, బాలుర శారీరక చలన కండర అభివృద్ధికి బలమైన పునాది ఏర్పరచడం, మంచి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పరిశుభ్రత అలవాట్లకు ను పెంపొందించడం, పిల్లల భాష సరిగా వ్యక్తపరిచే విధంగా చేయడం, పిల్లలను భౌతిక మానసిక ఇంద్రియాల అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రోత్సహిం చడం, పిల్లలకు అనుభవ పూర్వకమైన ప్రపంచాన్ని అర్థం చేసుకొని అవకాశాన్ని ఇవ్వడం, పిల్లల్లో సృజనాత్మకత మార్గాల ద్వారా అభ్యసనను కొనసాగే విధంగా చూడడం, పిల్లల పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడానికి అవకాశాలను కల్పించడం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ట్రైనర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## పురాతన ఆలయాల మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పురాతన ఆల యాల మరమ్మతులు చేపట్టాలనిఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో అతి పురాతన దేవాలయాల మరమ్మతులు చేపట్ట డంతో పాటు వాటి సుందరీకరణ చేపట్టాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు చెందిన దేవాదాయ శాఖ మంత్రుల సహకారంతో శింగనమల మండలంలోని శ్రీఆత్మ రామాలయం, శ్రీగంప మల్లయ్య స్వామి కొండ, శ్రీఋష్యశృంగ మహాముని దేవాలయం, నార్పల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న శివాలయం, గూగూడులోని కుళాయిస్వామి,ఆంజనేయ స్వామి దేవాలయాలు, పుట్లూరు మండలం కేంద్రంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయం, గణపతి దేవాలయం, ఎల్లునూరు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం , తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో శింగనమల నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలోను టిటిడి కళ్యాణ మండపం, వెంకటేశ్వర స్వామి గుడి నిర్మించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్పల మాజీ మండలాధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్,ఎస్సీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు రామ్మోహన్, గార్లదిన్నె మాజీ మండల అధ్యక్షుడు గోవిందు, మాజీ ఉపాధ్యక్షులు బోయ వెంకటేష్, బొంత రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎమ్. ఎ.షరీఫ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మైనార్టీల సంక్షేమం , ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా రూరల్ మండలంలోని చిన్మయ నగర్ లో నూతనంగా మైనార్టీ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న ఆంధ్రప్రదేశ్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సుమారు 6 1/2 (ఆరున్నర) ఎకరాల విస్తీర్ణంతో నిర్మిస్తున్న ఈ భవన మంజూరుకు అవసరమైన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి ప్రతిపాదనలు వెంటనే పంపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మైనార్టీ



సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డిని ఆదేశించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంను అన్ని విధాల తీర్చిదిద్దే విధంగా జంగిల్ క్లియరెన్స్ తదితర పనులకు సంబంధించి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జీసస్ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న ముస్లిం మైనార్టీ ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినీలకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మైనారిటీల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సేవలందిస్తున్నదని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియం చేసుకొని మంచి భవిష్యత్తు కొరకు ఉన్నత లక్ష్యాలతో బాగా చదవాలని విద్యార్థులకుసూచించారు. వసతి గృహం పనితీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, డిఈ రమణ రెడ్డి, మైనార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, తాజ్ ,ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి దరఖాస్తులకు ఆహ్వానం..

రొళ్ల మేజర్ న్యూస్:మండల పరిధిలోని దొమ్మరహట్టి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప తెలియజేశారు అనంతరం ఆయన



మాట్లాడుతూ..ప్రస్తుతం విద్యార్థులు నాలుగవ తరగతి చదువుతూ ఉండాలి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఈ ప్రవేశానికి అర్హులు ఎస్సీ విద్యార్థులకు 70 సీట్లు ఎస్టీలకు 5 బీసీలకు 4 ఓసీలకు 1 సీటు కేటాయించామని ఆయన తెలియజేశారు.

## ఇసుక డంపింగ్‌పై కేసు నమోదు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రైల్వే స్థలంలో ఇసుక డంపింగ్ చేసి రాత్రికి రాత్రి కర్నాటకకు తరలించి అక్రమార్జనకు రుచిమరిగిన వారిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. "ఉచితం ముసుగులో పెట్రేగుతున్న ఇసుక మాఫియా" అనే శీర్షికన ఈనెల 13వ తేదీన "నేటి దినపత్రిక సూర్య"లో డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం రైల్వే స్టేషన్ స్థలంలో ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకను డంపింగ్ చేసి, కర్నాటకకు తరలిస్తున్నారని ప్రచురితమైన వార్తకు రైల్వే పోలీసులు స్పందించారు. 17వ తేదీ సోమవారం ఓబుళాపురం రైల్వే స్టేషన్ వద్ద ఇసుక డంపింగ్ చేసిన స్థలాన్ని వారు పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమదందాకు రైల్వే స్థలాన్ని వాడుకున్న హెూటల్ నాగరాజును పిలిచి విచారించారు. మీ అక్రమ దందాలకు రైల్వే స్థలాన్ని ఎలా ఉపయోగించుకుంటారని రైల్వే అధికారులు ప్రశ్నించారు. రైల్వే అధికారుల ప్రశ్నలకు హెూటల్ నాగరాజు తడబడ్డాడు. నేను వేయలేదు. ఎవరో వేస్తే నామీద ఆరోపణలు వచ్చాయని తప్పించుకునే యత్నం చేశారు. అయితే రైల్వే అధికారులు మాత్రం కేసు నమోదు చేస్తామని హెచ్చరించి, ఇసుక డంపింగ్ చేసిన స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ ఫోటోలు తీసుకుని, అక్రమార్కుల ఆగడాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.



## రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు కల్పించండి

**– రైల్వే డీఆర్ఎంకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం రైల్వేస్టేషనులో మౌళిక వసతులు కల్పించాలని హుబ్లీ డివిజన్ రైల్వే మేనేజరు బేలా మీనాకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. హుబ్లీలోని డివిజన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆమెను కలిసి వివిధ సమస్యలపై ఆయన వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ కొత్త భవనంలో కనీస వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణీకుల విశ్రాంతి భవనాన్ని విస్తరించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిం చాలని విన్నవించారు. ప్రయాణికులకు 24 గంటలు సమాచారం అందేలా వ్యవస్థ మెరుగు పర్చాలని , సమాచార బోర్డులో రైళ్ల రాకపోకల సమగ్ర వివరాలు పొందుపరచాలని కోరారు. రైళ్లు ఆగినప్పుడు కోచ్ పొజిషన్ తెలియచేసే ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాయదుర్గం మీదుగా వెళుతున్న యస్వంతపూర్ - టాటానగర్, మైసూరు - టాటానగర్, యస్వంతపూర్ - జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆపాలని కోరామన్నారు. బళ్ళారి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం మధ్య ప్రత్యేక డెమో ట్రైన్ నడపాలని విన్నవించామన్నారు. హైద్రాబాద్, సికిందరబాద్ నుండి మైసూరు, బెంగళూరు, మంగళూరు వరకు కొత్త రైళ్లు నడపాలని కోరినట్లు ప్రభుత్వ విప్ కాలవ వివరించారు.

## చికోటి ప్రవీణ్‌ను సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, బిజెపి జాతీయ నాయకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు, గో సంరక్షకుడు, చికోటి ప్రవీణ్ మంగళవారం కదిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్, ఈసీ మెంబర్లు అశ్వత్ నారాయణ, సత్రశాల మంజునాథ్, యూత్ పొలిటికల్ కమిటీ చైర్మన్ నాగరాజు నాయకులు చికోటి ప్రవీణ్ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు కలెక్టర్‌ను ఆహ్వానించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్..

హిందూపురం మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో 25-02-2025 నుండి 01-03-2025 వరకు జరిగే మహా శివరాత్రి బ్రహ్మరథోత్సవాల కు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ మంగళవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా శివరాత్రి పండుగ పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం, రుద్ర చండి యాగాలు పాల్గొని బ్రహ్మరథోత్సవాన్ని తిలకించి శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కలెక్టర్ ను ఈ. ఓ .నరసింహామూర్తి, చైర్మన్ రమా నందన్ కోరడం జరిగింది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి



## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న చికోటి ప్రవీణ్

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని తెలంగాణ భారతీయ జనతా పార్టీ నాయకులు చికోటి ప్రవీణ్ దర్శించుకోవడం జరిగింది. స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొనగా అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఎక్కువగా జరుగు తోందని, నిలువరిం చడానికి ఘర్ వాపసి కార్యక్రమాన్ని చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ తెలియజేయడం జరిగింది. సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ కచ్చితంగా కార్యక్రమాలు చేపడతామని, హిందూ ఆలయాల పరిరక్షణ కృషి చేస్తామని నిర్వహిం చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పీర్ల రామ కృష్ణ, జట్టి ఆంజ నేయులు, సమీవుల్లా అశోక్ కుమార్ ,బార్ ఇంతి యాజ్, కృష్ణవే ణమ్మ, ఖద్దర్, వెంకట రమణ, గోవర్ధన్, గోవింద నాయక్, హరీష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా అవకాశం కల్పించాలి





**గోరంట్లలో నాయి బ్రాహ్మణ జిల్లా విజయభేరి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కోరారు. అయితే నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని తెలిపారు, గోరంట్ల మండలంలోని జీనవాండ్లపల్లి వద్ద ఉన్న నాయి బ్రాహ్మణ కమిటీ భవన్ వద్ద గోరంట్ల శివాలయం ట్రస్ట్, గోరంట్ల మండల నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నాగభూషణం అధ్యక్షతన నాయి బ్రాహ్మణ విజయభేరి సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ మెంబర్ వైద్యం శాంతారామ్ హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప, శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్, ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్, శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవి రాజస్వామి, మరియు రాష్ట్ర నలుమూలల నుంచి ఉన్నత స్థాయిలో ఉన్న నాయి బ్రాహ్మణ నాయకులు మరియు గోరంట్ల మండలం నాయి బ్రాహ్మణులు మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయి బ్రాహ్మణులకు డాక్టర్ బి దేవి రాజస్వామి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూల విచ్చేసిన నాయి బ్రాహ్మణ సోదరులందరికీ గోరంట్ల శివాలయం ట్రస్ట్ మరియు గోరంట్ల నాయి బ్రాహ్మణుల సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, బొట్టు శ్రీనివాసులు, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ సోదరులు

-రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు
-ఎమ్. ఏ .షరీఫ్ కు అభినందనలు తెలిపిన మైనార్టీలు..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇమామ్, మోజన్ల లకు గౌరవ వేతనం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖకు రూ . 45 కోట్లు విడుదల చేసిన సందర్భంగా ప్రభుత్వానికి ముస్లిం సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారుడు ఎం. ఏ. షరీఫ్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా అనంతపురం రోడ్లు ,భవనాల శాఖ అతిథి గృహంలో పలు ముస్లిం మైనార్టీ సంఘాలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని ఒక్కొక్క మసీదు లో సేవలందిస్తున్న ఇమామ్ , మౌజాన్లకు లకు కలిపిరూ .15000 చొప్పున పవిత్ర రంజాన్ పండుగకు ముందుగానే ప్రభుత్వం మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫారూఖ్, ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం ఏ షరీఫ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మైనార్టీ విద్యార్థుల కొరకు స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని, వక్ఫ్ ఆస్తులను అన్యక్రాంతం కాకుండా పరిరక్షించాలని, కోర్టులలో పెండింగ్ లో ఉన్న వక్ఫ్ కు సంబంధించిన కేసులకు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ మైనారిటీస్ (సిడియం) కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కేంద్రంలో ఒక్క సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలవాలని మైనార్టీ నాయకులు ఆయనను కోరారు. త్వరలో ప్రారంభమవుతున్న రెండవ విడత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తెలుగుదేశం ఎంపీలు బలపరచాలని ఖాళీగా ఉన్న వక్ఫ్ ఆస్తుల స్థలాల్లో మైనార్టీ భవనాలు లేదా వాణిజ్య భవన సముదాయాలను నిర్మించి వాటి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం మార్గాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉర్దూ మీడియం పాఠశాలలో చాలాకాలంగా ఉన్న పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఫారుక్ మొహమ్మద్, షేక్షావలి, జిలాన్ ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని
# గంటలో అప్పగించిన పోలీసులు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** కర్నూలు జిల్లా వెంకయ్య పల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి తన ఇద్దరు పిల్లలు సహా బిక్షాటన నిమిత్తం అనంతపురం నిన్న వచ్చింది. ఈరోజు ఉదయం తన పెద్ద కుమారుడైన ప్రభుదేవా అనంతపురంలో తప్పిపోయాడు. వయస్సు 16 సంవత్సరాలు ఉన్నప్పటికీ ఆ అబ్బాయి మతిస్థిమితం ఉండడంవల్ల తిరిగి తమను చేరుకోవడం కష్టంగా భావించి ఈరోజు సాయంత్రం అనంతపురం రూరల్ పోలీసులను నాగలక్ష్మి ఆశ్రయించి తన మతిస్థిమితం లేని కుమారుడి ఆచూకీ కనుక్కొని అప్పగించాలని విన్నవించింది. ఈ నేపథ్యంలో అనంతపురం రూరల్ సిఐ శేఖర్, ఎస్ఐ రాంబాబులు ఏ మాత్రం ఆలస్యం లేకుండా ప్రత్యేక బృందాలచే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో... స్థానిక బళ్లారి బైపాస్ సమీపంలో ఉన్న ప్రభుదేవా ఆచూకీ కనుగొని తల్లి నాగలక్ష్మి కి గంటలోపే అప్పగించడంతో వారి నుండి హర్షం వ్యక్తం అయింది.

## ఆర్థిక సాయం అందించిన
## కదిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణానికి చెందిన మహబూబ్ బాషా 15 నెలల కుమార్తె ఫాతిమా క్యాన్సర్ తో బాధపడుతూ బెంగళూరు నందు హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం కదిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎస్ షానవాజ్ రూ. 25000 ఆర్థికసాయంను అందజేశారు. చిన్నారి ఫాతిమా త్వరగా క్యాన్సర్ మహమ్మారి నుండి బయటపడాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందజేసిన షాన్ వాజ్ కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.





## నేడు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

**ధర్మవరం మేజర్ న్యూస్:** చత్రపతి శివాజీ 398 జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గాంధీనగర్ చౌడేశ్వరి దేవాలయం నుండి బుధవారం సాయంత్రం 5-30 గంటలకు ర్యాలీగా బయలుదేరి గాంధీనగర్, పాండురంగ, కళాజ్యోతి సర్కిల్ మీదుగా కాలేజ్ సర్కిల్కు చేరుకుంటుందన్నారు. అక్కడ చత్రపతి శివాజి చిత్రపటానికి బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్, పట్టణ అధ్యక్షులు జింకాచంద్రశేఖర్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. కావున బీజేపీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలన్నారు.

## శ్రీ మారెమ్మ దేవిని దర్శించుకున్న టిటీడీ బోర్డ్ మెంబర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరం ట్ల మండలం లోని గుమ్మయ్య గారిపల్లి లో వెలసిన శ్రీమారెమ్మ దేవి దేవాలయాన్ని సందర్శించి, తిరుమల తిరుపతి దేవస్థానం కమీటీ మెంబర్ వైద్యం శాంతా రాం దర్శించున్నారు. అలా గే శ్రీమారెమ్మదేవి ఆలయంలో శివనంది అవార్డ్, మరియు డాక్టరేట్ అవార్డు గ్రహీత దేవిరాజ్ స్వామితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవి రాజస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాలసముద్రం గంగాధర్ ఆధ్వర్యంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతా రామ్ ని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారేమ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు మరియు నాగరాజు, పాలసముద్రం గంగాధర్, విశ్వనాథ్, నాగేష్ ,నారాయణస్వామి, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మిస్టర్ సౌత్ ఇండియా బాడీ బిల్డర్‌గా చారుగుండ్ల శివ తేజ సత్తా





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** తమిళ నాడు లోని కోయంబత్తూర్ లో పీ టీ జోన్ క్లాసిక్ ఆధ్వర్యం లో జరిగిన మిస్టర్ సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీ లలో అనంత కుర్రాడు ఛారుగుండ్ల శివ తేజా మరోసారి సత్తా చాటాడు. కేరళ, తమిళనాడు, కర్నాటక ,ఆంధ్ర ప్రదేశ్ , గోవా రాష్ట్రాల నుండి వచ్చిన బాడీ బిల్డర్ లతో గట్టి పోటీ ఇచ్చినప్పటికి శివ తేజా మిస్టర్ సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ 80 కేజి ల విభాగం లో 5 స్థానం దక్కించు కొని అనంత పురము జిల్లా కే వన్నె తెచ్చినాడు. శివ తేజ కఠోర శ్రమ దీక్షతో రోజు రోజుకు పోటీలకు అనుగుణంగా తన్ను తాను మార్చుకుంటూ అనంతపురము నుంచి ఆంధ్ర రాష్ట్రము తరుపున జాతీయ స్థాయి లో ఉత్తమ ఫలితం సాధించడమే తన లక్ష్యమని బాడీ బిల్డర్ శివ తేజ తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య శాఖ, సిబ్బంది అనంతపురము వాసులు మరియు తల్లి తండ్రులు నాగేంద్ర ప్రసాద్ , అరుణ అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగర శివారులోని ఆలమూరు రోడ్డులో ఉన్న పీవీకేకే కళాశాల వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో నగరంలోని కొవ్వూరు నగర్ కు చెందిన నాగమణి, రమణ అనే దంపతులకు గాయాలయ్యాయి. సనపలో తమ తోటలో పనులు ముగించుకొని తిరిగి అనంతపురం కు వస్తుండగా వెనుక వైపు నుంచి వచ్చిన మల్కాపురం గ్రామానికి చెందిన మద్యం సేవించిన వ్యక్తి వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పార్టీ అభ్యున్నతికోసం సైనికుల్లా పనిచేయాలి

**– పార్టీలో చేరిన వారితో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: పార్టీ నీడనిచ్చే మహావృక్షం లాంటిదని, మహావృక్షాన్ని కాపాడుకుంటే ఎలా నీడనిస్తుందో, పార్టీ అభ్యున్నతికై సైనికుల్లా పనిచేస్తే, ఆ పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అన్నారు. పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో మండలంలోని కదరంపల్లి గ్రామానికి చెందిన యువకులు హెచ్. హనుమంతు, శాంతరాజ్, ధనుంజయ, యల్లప్ప, లేపాక్షి తదితరులు మంగళవారం బీఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బహుజనసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలల నుండి ఆకర్షితులవుతున్న యువత పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధికై కలిసివచ్చే అందరికీ బీఎస్పీ స్వాగతం పలుకుతుందని తెలిపారు. అందరు కలిసి కుటుంబసభ్యుల్లా పార్టీబలోపేతానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిపక్షపార్టీగా ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు ప్రతిపక్షపాత్ర పోషించడం లేదన్నారు. చుట్టపు చూపుగా వచ్చిపోయే నాయకులు కార్యకర్తల సమస్యలను అసలు పట్టించుకోవడం లేదన్నారు. చిందనూరు నాగరాజు నాయకత్వంలోని బీఎస్పీ పార్టీ ఈ తాలూకాలో నిజమైన ప్రతిపక్ష పార్టీగా వ్యవహరిస్తోందన్నారు. చిందనూరు నాగరాజు నాయకత్వంపై అచంచల విశ్వాసం కలిగి ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం తమవంతుగా శాయశక్తులా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాలూకా అధ్యక్షులు జయచంద్ర, కన్వీనర్ కృష్ణ, మండల అధ్యక్షులు హనుమంతుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

**– అనంతపురము ఎంపీ, కలెక్టర్లకు రైతు సంఘం జిల్లా నాయకుల వినతి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో రైతులు పండించిప పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 2024–25 ఖరీఫ్, రబీ పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ప్రకటించి ఆదుకోవాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డా.వి వినోద్‌కుమర్‌లను మంగళశారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి రబీ సీజన్‌లో పప్పుశెనగ 57 వేల హెక్టార్లల్లో సాగు చేస్తే అతివృష్టి, అనావృష్టితో జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం పప్పుశెనగ రైతులకు ఎకరాకు రూ.20వేలు ఇవ్వాలని, పంట చేతి రైతులకు క్వింటా మద్దతు ధర రూ.10వేలుకు పెంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి పంట సాగు చేసిన రైతులు సరైన గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, క్వింటాలు రూ.10వేలు మద్దతు ధర ప్రకటించి కోనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హవళిగి గ్రామంలో సీడ్ జొన్న సాగు చేసిన రైతులు సరైన గిట్టుబాటు ధర లేక దళారులు ఉన్న క్వింటాలు ధర తగ్గించడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులే దళారుల ప్రమేయం లేకుండా గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. జిల్లాలో మిర్చి పంట సాగు చేసిన రైతులు పరిస్థితి దయనీయంగా మారిందని, కనీసం ఎకరాకు 5 క్వింటాళ్లు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం జోక్యం చేసుకుని మిరప పంటను క్వింటాలు రూ.50వేలు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయిలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలుకు తీసుకుని పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు. జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందచేస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు

# ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

**– విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత – మీడియా సమావేశంలో సేవాభారత్ ట్రస్ట్ నిర్వాహకులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక ఏపీ ఎన్జీవో భవన్ లో ఈనెల 23వ తేదీన జరిగే "సేవా భారత్ ట్రస్ట్" ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ తో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఆటల పోటీలు, డ్రాయింగ్, ఎన్ఎంఎంఎస్ నేషనల్ స్కాలర్షిప్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగడమే ఒక లక్ష్యంగా విద్యార్థులను అన్ని కార్యక్ర మాల్లో ఉత్సాహ పరచడానికి, వారు వివిధ పోటీల్లో పాల్గొని మంచి పేరు సాధించి, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ప్రోత్సహించడమే ప్రధాన కారణంగా ఈ ప్రతిభ పురస్కారాలు అందించనున్నట్లు



తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా మండల , జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఆటల పోటీల్లో గెలుపొందినవారు, డ్రాయింగ్ ఎన్ ఎం ఎస్ నేషనల్ స్కాలర్షిప్ లో ఉత్తీర్ణులైన విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలలు, పాఠశాల యాజమాన్యాలు బాధ్యత తీసుకొని విద్యార్థుల తోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ ప్రతిభ పురస్కారాల వేడుకకు హాజరయ్యేలా చూడాలని వారు కోరారు.

# నందమూరి తారకరత్నను ఎప్పటికీ మరువలేం

**– సినిమా పరంగానే కాకుండా టీడీపీకి ఎంతో చేశారు – తారకరత్న వర్ధంతి కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నాయకులు**

**– ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనతో అర్బన్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : నందమూరి తారకరత్నను తెలుగుదేశం పార్టీ శ్రేణులుగా.. నందమూరి అభిమానులుగా ఎప్పటికీ మరువలేమని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో నందమూరి తారక రత్న 2వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. తారక రత్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు తారకరత్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. ఆయన మరణించి రెండేళ్లైనా ఆయన జ్ఞాపకాల్ని మరవలేకపోతున్నామన్నారు. ఓ వైపు సినిమాల్లో రాణిస్తూనే.. ఇంకోవైపు పార్టీకి సేవలందించా రన్నారు. ఒకసారి 9సినిమాలకు సైన్ చేసి రికార్డ్ సృష్టించారన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో ఆయన నిలబడ్డారన్నారు. కేవలం నటుడు, టీడీపీ నాయకుడిగానే కాకుండా ఒక మంచి మనస్తత్వం ఉన్న మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎప్పుడు ఎవరు కలిసినా ఎంతో ఆప్యాయంగా పలుకరించేవారన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి ఆయన శ్రమించారన్నారు. అయితే ఇలా అనుకోకుండా మరణించడం నేటికీ మరువలేకున్నామన్నారు. ఆయన



ఇప్పుడు బ్రతికి ఉంటే కచ్చితంగా ఎంతో సంతోషించేవారన్నారు. తారకరత్నను తెలుగు ప్రజలు, ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, బెస్త అంజి, మున్వర్, రామలింగం, టైలర్ శీన, రజాక్, కరణం సత్తి, హరి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికి చదువే ముఖ్యం..

**– సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**– వరద బాధితులకు చేయూతనిచ్చిన చిన్నారులకు మెమోంటో బహుకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర**

కొత్త చెరువు మేజర్ న్యూస్ : విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి మనిషికి చదువు ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల్లో నెలకొన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వెలుగులోకి






తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఈ పాఠశాల నుంచి విద్యార్థులు అందించిన సహాయార్థం ఎనలేనిదని ఈ సందర్భంగా చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. ఇలా చిన్న వయసులోనే చిన్నారులు తమ వంతు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులను అభినందించి వారికి మెమొంట్లను బహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షాకీర అబ్దుల్లా మండల టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మండల పట్టణ కన్వీనర్ వలిటి శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయినీలు రమణి ,దిల్షాన్ ,శ్రీదేవి ,సాయిలీల ,చందన ,షాజహాన్, డ్యాన్స్ మాస్టర్ కామేష్ పాల్గొన్నారు

## సీసీ రోడ్ల ఏర్పాటుపై గ్రామస్తులు హర్షం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవర గుడిపల్లిలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయం తో మంగళవారం గ్రామంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామమైన దేవర గుడిపల్లిలో సుమారు 100 కుటుంబాలు కనీస వసతులు లేక దుర్భర జీవనం సాగిస్తున్నారని, గ్రామంలో సరైన రహదారి లేకపోవడం తో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, విద్యుత్, తాగునీరు, మౌలిక వసతులు లేకపోవడంతో గత 30 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తమ గ్రామ ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యల ను ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మంత్రి సత్య కుమార్ యాదవ్, తదితర దృష్టికి తీసుకొని వెళ్లడంతో యుద్ధ ప్రాతిపదికన గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తమకు సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ లకు ఈ సందర్భంగా మోహన్, శేఖర్, అశోక్ కుమారులు కృతజ్ఞతలు తెలిపారు.

## నందమూరి తారకరత్నకు ఘన నివాళి



మడకశిర, మేజర్ న్యూస్ : నందమూరి తారకరత్న 2 వవర్ధంతి దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్ బి వసతి గృహం వద్ద తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన వర్ధంతి దినోత్సవం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం నందమూరి తారకరత్న చిత్ర పటానికి వారు పూలు జల్లుతు, ఘనంగా నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఉమేష్, కన్వీనర్ లు లక్ష్మీనారాయణ, దాసి రెడ్డి, గణేష్, కుమార్ స్వామి, సీనియర్ నాయకులు గురుమూర్తి స్వామి, జిల్లా కురుభ అధ్యక్షులు గోవిందప్ప, క్లస్టర్ ఇన్చార్జిలు, నాగరాజు, భరత్, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, ప్రసాద్, మైనార్టీ నాయకులు దాదు,తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్టి ఆశ్రమ పాఠశాల నందు మంగళవారం ఎంఈఓ సురేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, ఆశ్రమ పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, డి ఆర్పీలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ట్రైనింగ్ సాల్ట్ ప్రాజెక్టులో భాగంగా ,(ఈసీ సీఈ )బాల్య ఆరంభ సంరక్షణ, విద్యా పునాది అభ్యసనలను మెరుగుపరచడానికి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.మండలం లోని అంగన్వాడీ ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే జ్ఞాన జ్యోతి ఇన్ సర్వీస్ కోర్స్ అంగన్వాడి వర్కర్స్ మూడు సంవత్సరాలపాటు 120 రోజులు తీసుకోవాల్సి ఉంటుంది. ట్రైనింగ్ లో ఇచ్చినటువంటి కృత్యాలు అంగన్వాడీలలో విద్యార్థులకు అమలుపరిచి పునాది అభ్యసన మెరుగు పరచవలెను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్పీలు నరసింహులు, ఆది నారాయణ, శశి కుమార్ రెడ్డి, రామప్ప, సీఆర్పీలు మదర్ అలీ, హరి, ఎం ఐ ఎస్ రఫీ, మండలం లో అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 22, 23 తేదీల్లో రాకపోకల దారి మళ్లింపు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ నుండి పుట్టపర్తి వెళ్ళే దారిలో మండల కేంద్రంలోని రైల్వే గేట్ వద్ద ముందస్తు జాగ్రత్త చర్యలు, మెయింటెనెన్స్, సిగ్నలింగ్, నవీకరణ కోసం 22, 23వ తేదీలలో పనులు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ఈ దారిలో రాకపోకలు కు అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు వాహనదారులు సహకరించాలని, ప్రత్యామ్నాయ చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందివ్వడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు మండల కేంద్రం నుండి, పాత ఊరు మీదుగా రాకపోకలు సాగించే వారికి కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నాం. ప్రజలు తమకు సహకరించాలని కదిరి రైల్వే ఎస్ ఎస్ సి అప్పర భాష ఒక ప్రకటనలో తెలిపారు.

# సమాచార హక్కు చట్టం అమలుపై పారదర్శకత ఉండాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సదస్సుకు స.హ.చట్టం జిల్లా అధ్యక్షుడు ఎ.హెన్నూరప్ప ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబు దారిగా ఉండాలని ,సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉంద న్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్య లు తీసుకుంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ .వి .ప్రసాద్ మాట్లాడుతూ సమాచార



హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. ప్రభుత్వ పాలనలో పారద ర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం ఆర్‌టీఐ ఎంతో దోహద పడుతోందని అన్నారు. స.హ.చట్టం సభ్యులు రామ లింగప్ప మాట్లా డుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు క్షేత్రస్థా యిలో సమగ్రంగా అమలు కావడానికి సమాచార హక్కు చట్టం వారధి గా నిలుస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స.హ.చట్టం సభ్యులు ఇమామ్,ఎఓ శ్రీనాథ్,జాతీయ సేవ పథకం పిఓలు జి.ఆనంద్ బాబు, ఎస్.పురుషోత్తం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**- విద్యార్థి శ్రీకాంత్ మృతికి కారణమైన కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- విద్యార్థి మృతిదేహంతో కళాశాల గేటు వద్ద తల్లితండ్రులతో కలిసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులో రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్డు ప్రాంతంలో ఉన్న ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ నందు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్ క్యాంపస్ నుండి రాత్రి బయటకు వెళ్లి ఉదయానికి పక్కన ఉన్న దానిమ్మ చెట్టుకు ఉరి వేసుకొని మరణించడం దురదృష్టకరమనే విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దు, పరమేష్ మాట్లాడుతూ.. ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థి మరణానికి కారణమైన యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్.ఐ.ఓ స్పందించి విద్యార్థి మృతికి కారణమైన ఎస్సార్ విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. సోమవారం రాత్రి విద్యార్థి 10:00 నుంచి కనపడకపోగా కనీసం తల్లితండ్రులకు మీ విద్యార్థి హాస్టల్లో లేడు ఎక్కడికి వెళ్ళాడు అని వారికి కూడా సమాచారం విద్యాసంస్థల యాజమాన్యులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఉదయం లేవగానే కొంతమంది విద్యార్థులు అక్కడ చూస్తే విద్యార్థి శివమై చెట్టుకు ఉరివేసుకొని కనిపించాడని పేర్కొన్నారు. విద్యార్థి తండ్రి హక్కులప్ప తల్లి లక్ష్మీదేవి పేద కుటుంబంలో వ్యవసాయం పనిచేస్తూ బతుకు జీవనం సాగిస్తున్నారు. మా విద్యార్థి మంచి చదువుకోవాలని ఈ కళాశాలకు చేర్పిస్తే మా విద్యార్థి శవాన్ని మాకు అప్పగించారని వాపోయారు. ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థి రాత్రి ఎక్కడికి వెళ్ళాడు ఉన్నాడా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యానికి లేదా అని మండిపడ్డారు. ప్రధానంగా ఈ జిల్లాలో ఇప్పటికే నలుగురు విద్యార్థులు మరణించినప్పటికీ జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఏమాత్రం కూడా ఒక విద్యాసంస్థ పైన కూడా చర్యలు తీసుకోవడం



లేదని, విద్యార్థులు చనిపోవడానికి ప్రధాన కారణం కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల ఒత్తిడి చదువుల ఒత్తిడి విద్యార్థిని విద్యార్థుల కాకుండా ఒక యంత్రంలాగా తయారు చేసే విధంగా విద్యాసంస్థల యాజమాన్యాలు తీరు.విద్యార్థి ఎంతవరకు చదవాలనిపిస్తే అంతవరకు చదువుతారు కానీ విద్యార్థికి చేత కాకపోయినా కూడా వాళ్లను బలవంతం చేస్తూ రుద్దుతూ మీరు కచ్చితంగా చదవాలని రాత్రి రెండు గంటల మూడు గంటల వరకు విద్యార్థులను చదివించడం వల్ల విద్యార్థులు మానసిక స్థితికి ఇబ్బందుకులు ఇలాంటి ఆత్మహత్యలు చేసుకుంటున్న, దీనిపైన ఆర్ఐఓ స్పందించి తక్షణమే ఎస్సార్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్, జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు, ఎన్ఎస్ యు ఐ నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గిరి, నగర అధ్యక్షులు భీమేష్, ఉపాధ్యక్షులు సోము సాయి విజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ,మంజునాథ్, ఎస్కే యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య, నాయకులు సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జర్నలిస్టులు డిమాండ్**

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని మనేసముద్రం సమీపంలో హార్డ్వేర్ దుకాణ దారుడు జీవన్ రెడ్డి జర్నలిస్ట్ ప్రశాంతపై వివక్ష రహితంగా దాడి చేయడం శోచనీయమని దాడి చేసిన వ్యక్తి పట్ల శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని హిందూపురం జర్నలిస్టులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఐరన్ పైప్ కోసం దుకాణానికి వెళ్లిన జర్నలిస్ట్ ప్రశాంత్ పట్ల జీవన్ రెడ్డి అనే వ్యాపారస్తుడు దురుసుగా ప్రవర్తించి తీవ్రంగా కొట్టడం చూస్తుంటే హత్యాయత్నం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు ఉందని ఆరోపించారు. జీవన్ రెడ్డి అనే వ్యాపారస్తుడు జర్నలిస్ట్ ప్రశాంత్ పై దాడి చేయడంతో ఆయనకు బలమైన మూగ దెబ్బలు తగిలి వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వైద్య సేవలు పొందారు. ఏదేమైనప్పటికీ సమాజం కోసం పాటుపడే జర్నలిస్టుల పట్ల చిన్న చూపు చూసి దాడులు చేయడం హేయమైన చర్య అని వారు ఖండించారు.

## నేటి నుండి సబ్సిడీ రుణాల దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, మేదర, కుమ్మరి మరియు కాపు, బలిజ, రెడ్డి కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు పొందడం కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నేటి నుండి (19 మరియు 20వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు , రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా డాక్యుమెంట్లు తీసుకుని ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

మండలంలోని 14 సచివాలయాల పరిధిలో సబ్సిడీ రుణాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 20వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండన్న మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు హాజరు కావాలని ఆయన కోరారు.



## ఘనంగా డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా పుట్టినరోజు వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా 64 వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం నిరాడంబరంగా జరుపుకొన్నారు. హిందూపురం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. డిసిసికు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయనకు ఫోన్ ద్వారా, మెసేజ్ ల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా ఆయనకు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యం. యచ్ ఇనాయతుల్లా రాబోవు కాలంలో మరిన్ని జన్మదినం వేడుకలు జరుపుకోవాలని ఆరోగ్యంగా వుండాలని జిల్లా ప్రజలు భగవంతుణ్ణి కోరారు. అదే విధంగా మరెన్నో పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వారి పై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల వారి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇన్స్పెక్టర్, సిబ్బంది కలిసి నల్లమాడ గ్రామం లో గల డి. జనార్ధన , డి. గంగన్న ఇంటి దగ్గర అక్రమ మద్యం గురించి దాడులు జరుపగ అక్కడ 480 కర్ణాటక మద్యం. పెట్రో ప్యాకెట్లు పెద్ద సంఖ్యలో లభ్యమయ్యాయి. (కర్ణాటక మద్యం బాటిల్స్ స్వాదినం చేసుకున్నామని తదుపరి వన్ బ్లాక్ కలర్, ను స్వాదినం చేసుకున్నాము వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ దాడుల నందు ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఉమామనోహర్ రాజు, హెడ్ కాన్స్టేబుల్ . సురేష్ బాబు, ప్రసాద్,నాగభూషణం, కాన్స్టేబుల్ నరసింహ రెడ్డి, మురళి కృష్ణ, అల్లాబకష్, కుమారి లు పాల్గొన్నారు.

## విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలి

### - బీసీ వెల్ఫేర్ డివిజన్ అధికారి బాలాజీ

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని డివిజన్ వసతి గృహ సంక్షేమ అధికారి కార్యాలయం నందు మంగళవారం నాలుగో తరగతి సిబ్బంది సహాయక లతో ప్రత్యేక సమావేశాన్ని బీసీ వెల్ఫేర్ డివిజనల్ అధికారి బాలాజీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తో నాలుగవ తరగతి సిబ్బంది స్నేహపూర్వక ధోరణితో మెలగాలని, హాస్టల్ విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగా చూసుకోవాలని, వసతి గృహ సంక్షేమాధికారి ఏమి సమయంలో విద్యార్థుల హాజరు నమోదు చేయవలెనని ఆదేశించారు. త్వరలో జరిగే పదో తరగతి పరీక్షల్లో ఆ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు రుచి కర భోజనం వడ్డించాలని, అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు శిష్యులు చేయించడం నాలుగో తరగతి సిబ్బంది బాధ్యతగా తెలిపారు. ఈ సమావేశంలో హాస్టల్ వార్డెన్లు జయరామిరెడ్డి, లీలావతి, రవీంద్రారెడ్డి, షబానా, ఆంజనేయులు, సరస్వతి, రఘు నందన్ నాయక్, సాంబశివుడు, నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.



# 20న కేంద్ర బడ్జెట్‌పై నిరసనలకు పిలుపు..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ పిలుపుని చ్చారు. మంగళవారం పుట్టపర్తి సిపిఎం జిల్లా కార్యాలయంలో శాఖా కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.ఎస్. వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలివ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం తీవ్ర అభ్యంతరకరం అన్నారు. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయింద న్నారు. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదు. ధరల పెరుగుదల, జిఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందని, ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ వ్యతిరేకిస్తూ ఈ క్రింది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయన్నారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు: వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలనివ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించాలని నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించడాన్ని ఆపాలి. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐలను ఉపసంహరించాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను 50% పెంచాలని. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలని. వృద్ధాప్యపు పెన్షన్లు, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాల కోసం కేంద్ర కేటాయింపులు పెంచాలని ,ఆరోగ్య రంగ కేటాయింపులను జిడిపిలో 3శాతానికి పెంచాలని విద్యా రంగానికి జిడిపిలో ఆరు శాతానికి కేటాయింపులు పెంచాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలని ఎస్సి, ఎస్టీ రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులను గణనీయంగా పెంచాలని. వీటిల్లో ఐసిడిఎస్‌కు కూడా కేటాయింపులు పెరగాలని. అలాగే స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటాను పెంచాలని, రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలని రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్‌చార్జీలను రద్దు చేయాలని, ఈ విధానాలను ప్రజల్లో ప్రచారం చేయడం కోసం ఈ నెల 20 నుండి నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెడ్.పి. శ్రీనివాసులు, జి.ఎల్. నర్సింహులు, జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ ,ఆఫీస్ కార్యదర్శి సిద్ధు, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లెక్చర్చర్ కాలనీలో రెవిన్యూ అధికారుల సర్వే

### - పట్టాభూమిలో గుడిసెలు వేసుకున్నట్లు నిర్ధారణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయితీ లెక్చరర్స్ కాలనీ సర్వే నెం. 89, 92, 95లోని తమకు చెందిన పట్టా భూమిలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో కొందరు గుడిసెలు వేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న స్థలం యాజమానులు ఫిర్యాదు మేరకు పోలీసుల సమక్షంలో రెవిన్యూ అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు. అనంతపుర ము ఆర్డీవో కేశవనాయుడు, అర్బన్ తహశీల్దార్ మోహన్‌కుమార్, సర్వేయర్ బండి రఘునాథలు తమ రెవిన్యూ సిబ్బందితో కలిసి స్థల యాజమానులు, జైబీమ్ భారత్ పార్టీ నాయకులు సమక్షంలోనే మూడు సర్వే నెంబర్లల్లో కొలతలు వేసి ఎంత వరకు పట్టా భూమి ఎవరి పేర్లు మీద ఉందో సర్వే చేయించి హద్దులు చూపించారు. అనంతరం రెవిన్యూ అధికారులు పట్టా భూముల్లో వేసిన గుడిసెలను తొలగించాలని జైభీమ్ భారత్ పార్టీ నాయకులకు సూచించగా, వారం రోజులు గడువు ఇవ్వాలని వారు కోరారని అర్బన్ తహశీల్దార్ హరికుమార్ తెలిపారు. సర్వే సందర్భంగా ఎలాంటి ఘర్షణ, గొడవలు జరగకుండా డిఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కంచి సముద్రం పంచాయతీలో పండ్ల తోటకు నిప్పు

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లోని కంచి సముద్రం పంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల వెనుక భాగంలో బెంగళూరుకు చెందిన శివమూర్తి, సిద్దార్థలకు సంబందించిన సపోట చెట్లుకు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం మధ్యాహ్నం నిప్పు పెట్టారు. దీనితో తోటకు అగ్నికీలలు తీవ్రంగా వ్యాపించాయని అక్కడున్న రైతు తెలిపారు. 10 ఎకరాల్లో సపోటా తోట ఉండగా అందులో 6 ఎకరాల్లో తోట కాలిపోవడంతో సుమారు రూ. 2 లక్షలు నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం చేరడంతో పోలీసు వారు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ సిబ్బంది కాలిపోయిన తోట వద్దకు చేరుకొని నష్టంను అంచనా వేసినట్లే తెలిసింది.



## పెరటి కోళ్ల పెంపకంతో మహిళలకు జీవనోపాధి

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పెరటి కోళ్ల పెంపకంతో... మహిళలకు జీవనోపాధినిస్తుందని సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహిళ సమైక్యలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెరటి కోళ్లని పంపిణీ చేశారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, పశు సంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, తాసిల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, టిడిపి నాయకులు దందువారిపల్లి ఆది, ఏపీఎం నారాయణస్వామి, టిడిపి అధికార ప్రతినిధి ఓబుళపతి, కేశన్న, పొదరాళ్ల రవీంద్ర, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాల దరఖాస్తులు పరిశీలన

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా బీపీఎల్ కుటుంబాలకు చెందిన బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీలించినట్లు ఎంపీడీఓ భాస్కర్ రాయల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శింగనమల మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరా బ్యాంకు,ఆర్‌ఎస్ కల్లూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గార్లదిన్నె పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు శింగనమల ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీ కరణ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారుల చదువుకు సంబం ధించిన సర్టిఫికెట్లను పరిశీలించినట్లు ఎంపీడీఓ తెలిపారు.





# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

## – ప్రభుత్వ సలహాదారుడు ఎమ్. ఎ.షరీఫ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మైనార్టీల సంక్షేమం , ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా రూరల్ మండలంలోని చిన్మయ నగర్ లో నూతనంగా మైనార్టీ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న ఆంధ్రప్రదేశ్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సుమారు 6 1/2 (ఆరున్నర) ఎకరాల విస్తీర్ణంతో నిర్మిస్తున్న ఈ భవన మంజూరుకు అవసరమైన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి ప్రతిపాదనలు వెంటనే పంపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డిని ఆదేశించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంను అన్ని విధాల తీర్చిదిద్దే విధంగా జంగిల్ క్లియరెన్స్ తదితర పనులకు సంబంధించి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జీసస్ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న ముస్లిం మైనార్టీ ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినీలకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మైనారిటీల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సేవలందిస్తున్నదని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియం చేసుకొని మంచి భవిష్యత్తు కొరకు ఉన్నత లక్ష్యాలతో బాగా చదవాలని విద్యార్థులకుసూచించారు. వసతి గృహం పనితీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, డిఈ రమణ రెడ్డి, మైనార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, తాజ్ ,ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వహించండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఎం ఎన్ ఓ, ఎఫ్ ఎన్ ఓ లు అంకిత భావంతో విధులు నిర్వహించాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ప్రత్యేక విభాగంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమయపాలనను పాటించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ లు, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న శ్రీకాంత్ (19) అనే విద్యార్థి కళాశాల సమీపంలోని దానిమ్మ తోటలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ధర్మవరం మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన విద్యార్థి సోమవారం ఉదయం కళాశాలకు వచ్చాడు. అయితే రాత్రి భోజనం తర్వాత కళాశాల నుంచి వెళ్లిపోయాడు. ఉదయం కళాశాల సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి సమాచారాన్ని కళాశాల యాజమాన్యం వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే కారణమంటూ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలు వారి కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దళితుల ద్రోహి జగన్ రెడ్డి

## – తెలుగు యువత లక్ష్మీనరసింహ ధ్వజం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : బితెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో కేవలం నియంత పాలనతో రాష్ట్రాన్ని కక్ష సాధింపు చర్యలతో పాలించిన జగన్ రెడ్డి ఈరోజు నేను దళితుల పక్షపాతని అంటూ మాట్లాడడం దెయ్యాలు వేదాలు చెప్పినట్టు ఉంది. ఎందుకంటే గత వైయస్సార్ ప్రభుత్వంలో దళితుడైన ఉద్యోగి హర్షవర్ధన్ ను కిడ్నాప్ చేసి హింసించి హత్య చేస్తానని బెదిరించిన వంశీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీని ధిక్కరించిన రౌడీ వంశీని ఏ మొహం పెట్టుకొని పరామర్శిస్తునవ్ జగన్ రెడ్డి నీకు దళితుల కన్నా నేరస్తుడే ఎక్కువైపోయాడా అదేవిధంగా దేవాలయం లాంటి అసెంబ్లీలోనే దుశ్యాసుని లాగా మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచిన నేరస్తుని ఈరోజు నువ్వు పరామర్శిస్తావా భూ కబ్జాదారున్ని పట్టుసీమ గట్టు మట్టిని అక్రమంగా తరలించి రైతుల ద్రోహిని నీవు ఈరోజు వేళ్లి పరామర్శిస్తావానీ చుట్టూ ఉన్న నాయకులను చూస్తే తెలుస్తోంది ఏ గూటి పక్షులు ఆ గూటికి చేరుతాయి అని అర్థమవుతుంది .నాడు నీ ప్రభుత్వంలో దళితులకు ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టావా దళితులకు సంబంధించిన సంక్షేమ పథకాల నిధులను పక్కదోవ పట్టించి సాంఘిక సంక్షేమ కార్యాలయాలకు తాళాలు వేసే విధంగా చేసిన నీ ప్రభుత్వ పాలన చూసి రాష్ట్ర ప్రజలందరూ నిన్ను వ్యతిరేకిస్తూ ఈరోజు నీకు కేవలం 11 సీట్లతోనే నీకు ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. ఇలాంటి దౌర్జన్యాలకు, దోపిడీలకు ,హత్యలకు, పాల్పడిన వ్యక్తులను ప్రోత్సహిస్తున్న నీకి , నీ అనుచరులు చేసిన తప్పులకు చట్టం తన పని తాను చేసుకుని నీలాంటి క్రిమినల్ లను తీహార్ జైలుకు పంపించాలని ఎప్పటికీ నీవు కచ్చితంగా దళితులకు ద్రోహివి గా నిలిచిపోయావు జగన్మోహన్ రెడ్డిని అని ఈ విధంగా తీవ్రంగా హెచ్చరిస్తున్నాం తనదైన శైలిలో ధ్వజమెత్తారు.

# చంద్రబాబు పాలనలో కక్షపూరిత చర్యలకు తావులేదు..

## – దళితుల జీవితాలతో చెలగాటం ఆడే వారికి అండగా నిలిచినది జగన్ మోహన్ రెడ్డే
## – మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం సరికాదు
## – మీడియా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు
## – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్ :సీఎం చంద్రబాబునాయుడు పాలనలో కక్షసాధింపు చర్యలకు తావు లేదని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత ద్రోహి, ఖూనీలు చేసే ముఠా నాయకుడు వల్లభనేని వంశీని జగన్మోహన్ రెడ్డి పరామర్శించడంపై ఎమ్మెల్యే ఎమ్మెస్ .రాజు తీవ్రంగా మండిపడ్డారు. దళితులను వేధించి, దళితులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిన వారిని జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తాడని, దళితులంటే జగన్మోహన్ రెడ్డికి ఎప్పుడూ చిన్నచూపేనని ఎమ్మెస్ .రాజు మండిపడ్డారు .చంద్రబాబు పాలనలో కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని, వంశీ అరెస్టు కూడా అందులో భాగమే అని అవాస్తవాలు మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో చర్చించేందుకు రావాలన్నారు. వంశీ అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, హవాలా విషయాలు మొత్తం అసెంబ్లీలో నిరూపించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు . కూలి కోసం ఖూనీలు చేయించే చరిత్ర ఉన్న వ్యక్తి గా వంశీ నిలిచారన్నారు . హంతకుడిని ముఠా నాయకుడు వెళ్లి కలిసినట్లు మంగళవారం వంశీతో జగన్ ములాకత్ ల కనిపిస్తోందన్నారు. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బ్రేక్ డౌన్ అయ్యిందని అదేవిధంగా , పోలీసులు నెత్తిమీద టోపీకి ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టాలి తప్ప, టీడీపీ వాళ్లకు కాదు అని జగన్ పలికిన చిలకపలుకులు చూస్తే హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెస్ రాజు తెలిపారు.. వంశీ చేయని నేరానికి, కక్షపూరిత రాజకీయంతో వంశీ ఎదుగుదలను చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్చుకోలేక అరెస్టు చేయించారని అనడం జగన్ రెడ్డి యొక్క నేర మనస్తత్వం, ఆలోచనా విధానానికి నిదర్శనగా చెప్పవచ్చున్నారు.తెదేపా కార్యాలయాన్ని తగులబెట్టిన విషయంలో అక్కడ పనిచేసే ఉద్యోగి, దళితుడు సత్యవర్ధన్ తనపై ఫిర్యాదు చేశాడని, అతనిని బెదిరించి ఆ కేసు లేకుండా చేసుకోవాలని వంశీ ప్రయత్నించాడన్నారు . సత్యవర్ధన్ ను చంపేద్దామని ప్రయత్నం చేసిన వంశీపై జగన్మోహన్ రెడ్డికి ఎందుకు అంత ప్రేమన్నారు. బాధిత దళితుడిపై జగన్ మోహన్ రెడ్డి ప్రేమ లేదన్నారు. హవాలా డబ్బులను దేశం దాటించే వంశీ అంటేనే జగన్మోహన్ రెడ్డికి ప్రేమన్నారు . వంశీ ఏమీ చేయకుండానే, అన్యాయంగా జైల్లో పెట్టారని జగన్ అనడం హాస్యాస్పదమన్నారు . సొంత బాబాయ్ ని చంపిన వారినే వెనకేసుకొచ్చిన జగన్ హంతకులకే అండగా నిలబడతాడని మరోసారి నిరూపించాడన్నారు . జీఓ-1 ను తెచ్చి పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు. సప్త సముద్రాలు దాటినా తీసుకొచ్చి బట్టలు విప్పి కూర్చోబెడతా అన్న జగన్ మోహన్ రెడ్డి గత వైసీపీ పాలనలో తప్పులు చేసిన అధికారులను కూటమి ప్రభుత్వం ఎందుకు వదలాలో చెప్పగలవా అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రశ్నించారు.అన్ని విషయాలను అసెంబ్లీ లో చర్చిద్దామని, అసెంబ్లీకి రాగలవా అని జగన్ మోహన్ రెడ్డి ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

# పెరటి కోళ్ళ పంపిణీ

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని మండల మహిళా సంఘాల వెలుగు కార్యాలయంలో పెరటి కోళ్ల పెంపకం జీవనోపాధి కింద కోళ్ల పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం జీవనోపాధి కింద కోళ్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొస్తున్నారని అందులో నార్పల మండలానికి 25 యూనిట్లు పెరటీ కోళ్లు రావడంతో ఆ కోళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఉపేంద్ర,ఎపీయం తిప్పమ్మ,వెటర్నరీ డాక్టర్ గోవిందరాజు,వెలుగు సిబ్బంది , టీడీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మంచి విద్యాబుద్ధులు నేర్పించి.. ఉన్నత చదువులు చెప్పించి.. తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని కలలు కనడమే తల్లిదండ్రులు చేసిన నేరమా.. పిల్లలకు అత్యున్నత జీవితాలు కల్పించాలన్న సంకల్పంతో అప్పులు చేసి మరి కార్పొరేట్ చదువులు చెప్పిస్తున్న తల్లిదండ్రుల వెతలు కరవ జిల్లాలో కోకొలలు. 2024-25 విద్యా సంవత్సరంలోనే నలుగురు ఇంటర్మీడియట్ విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారంటే అది చిన్న విషయం కాదు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల ఫీజుల ఒత్తిడికి.. ర్యాంకుల పందేరానికే ఎంతో జీవితం ఉన్న ఈ నలుగురు విద్యార్థులు తనువు చాలించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ధన దాహానికి రెసిడెన్షియల్ విద్యార్థులు పిట్టల్లా రాలిపోతుంటే రెస్ట్ ఆఫ్ పీస్ మెసేజ్ ల కు మాత్రమే సమాజం పరిమితమవుతోంది. కనీస సౌకర్యాలు, భద్రత చర్యలు, విద్యార్థుల కదలికలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ..

**విద్యాశాఖ అధికారుల వైఫల్యమే.. బలవన్మరణాలకు కారణం..**

అనంతపురం జిల్లాలో విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. ఇందుకు ప్రధాన కారణం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరే. మొదటి బలవన్మరణం చోటుచేసుకున్నప్పుడే కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఇంతమంది విద్యార్థుల ప్రాణాలు పొయ్యి ఉండేవి కాదు. తక్షణమే ఎస్ ఆర్ విద్యాసంస్థలను సీజ్ చేయడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్య ప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు.



**పాపిరెడ్డిపల్లి పృథ్వి..**
**ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఇప్పటికే నలుగురు విద్యార్థుల బలవన్మరణాలకు కారణమైన ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరి ముఖ్యంగా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరంగా ఉంది.**

**విద్యార్థులు ప్రాణాలు తీస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలు.. వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులు..**



అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత రెండు నెలల కాలంలో వరుస గా నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు వేధింపులు తాళలేక ర్యాంకులు కోసం మార్కుల కోసం మానసికంగా నైతికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఒత్తిడిని భరించలేక వరుసగా జిల్లాలో విద్యార్థులు చెట్టు ఆకుల్లా రాలిపోతుంటే విద్యార్థులు మరణాలపై సమగ్రమైన విచారణ జరపడంలో చర్యలు తీసుకోవడంలో జిల్లా ఆర్ఐఓ, డిఇఓ పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి విద్యార్థుల మరణాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవా లని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు.

**ఓతూరు పరమేష్,**
**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి**

- ఫీజుల ధన దాహానికి.. ర్యాంకుల పందేరానికి పిట్టల్లా రాలిపోతున్న విద్యార్థులు...
- దుప్పట పంచాయితీలతో తల్లిదండ్రుల గర్భశోకానికి విలువ కడుతున్న దైన్యం
- వరుస బలవన్మరణాలు జరుగుతున్న చర్యలు తీసుకొని ఇంటర్ బోర్డు అధికారులు..
- ఆందోళన బాట పడుతున్న విద్యార్థి సంఘాలు...
- సామాజిక కార్యకర్తలు.. విద్య నేతలు.. మేధావులు మౌనం వీడాలి..

# కార్పొరేట్ మరణకూపాల్లో

# ఆ నలుగురు

**ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..**



ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణానికి కారణమైన ఎస్సార్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థి రాత్రి హాస్టల్లో లేడు అని విద్యాసంస్థల యాజమాన్యకి లేదా అని ప్రశ్నిస్తున్నాము. ఉదయం విద్యార్థి మరణించిన తర్వాత తల్లిదండ్రులకు తెలియజేశారు. రాత్రంతా విద్యా సంస్థల యాజమాన్యాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నిస్తున్నాము. తక్షణమే ఆర్ ఐ ఓ స్పందించాలి. ఎస్సార్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు.

**కుల్లాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

తల్లిదండ్రుల గర్భశోకానికి దుప్పటి పంచాయితీలతో వెల కడుతున్న సిగ్గులేని యాజమాన్యాలకు అధికారులను ఏమనాలి..? విద్యార్థుల బలవన్మరణాలపై విద్యార్థి సంఘాలు మాత్రమే కాదు సుమ.. మేధావి వర్గాలు.. విద్యావేత్తలు.. సామాజిక కార్యకర్తలు.. మరిముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు మౌనం వీడాలి. అలా కాని పక్షంలో అభం శుభం తెలియని విద్యార్థుల ప్రాణాలను డబ్బు దయ్యం పట్టిన అనేక విద్యాసంస్థలు ఇలానే మింగేస్తూనే ఉంటాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు.. మరి ముఖ్యంగా జిల్లా సర్వోనాధికారి అయిన కలెక్టర్ స్పందించాలి.



**విద్యార్థుల మరణాలకు యాజమాన్యాలే బాధ్యత వహించాలి..**

అనంతపురం జిల్లాలో విద్యార్థుల ఆత్మహత్యలకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యమే ప్రధాన కారణం. ఇందుకు ఆయా విద్యాసంస్థలే బాధ్యత వహించాలి. చర్యలు తీసుకోవాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చోద్యం చూస్తుండడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ధన దాహంతో విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నాయి. తక్షణమే విద్యార్థుల మరణాలకు కారణమైన నాలుగు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దు డిమాండ్ చేశారు.



**సిద్దు, జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం**

**ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలను సీజ్ చేయాలి..**

ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి మరణానికి కారణమైన ఎస్సార్ విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలి. ర్యాంకుల వేధింపులతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్యకు పాల్పడేలా పరోక్ష కారణమైన ఎస్సార్ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. వత్తాసు పలుకుతున్న ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులను సస్పెండ్ చేయాలని విద్యార్థి సమైక్య సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

**సురేష్ యాదవ్, బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



# మహిళల భద్రత-భవిష్యత్తుకు భరోసా

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మహిళలకు భద్రత – భవిష్యత్తుపై భరోసా ఇవ్వాల్సింది కుటుంబం, సమాజమేనన్నారు. ఇప్పటి వరకు చాలామంది ఆడపిల్లల పట్ల నేరాలు. జరుగుతున్నాయంటున్నారని, అయితే ఆడ పిల్లలపైనే కాదు, 14 ఏళ్లలోపు మగపిల్లలపైనా నేరాలు జరుగుతున్నాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇద్దరు మహిళల పై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటన తనను మానసికంగా వేదనకు గురి చేసిందన్నారు. అందుకే జిల్లాను మహిళ నేరాల రహిత జిల్లాగా మార్చడంలో భాగంగానే ఇలాంటి చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో స్పందన, చైతన్యం రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో సమానత్వం స్వేచ్ఛతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమకు ఇచ్చిన ట్యాబ్లను విద్య, విజ్ఞానం కోసమే ఉపయోగించాలన్నారు. 14 నుంచి 17 సంవత్సరాలలోపు పిల్లలు వాట్సాప్, ఇన్స్టాగ్రాం వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తూ ప్రమాదంలో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన చేతిలో ఉన్న సెల్ఫోన్నే మన శత్రువుగా మార్చి మన జీవితాలతో సైబర్ నేరగాళ్లు చెలగాటమాడుతారని హెచ్చరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన వారు 'ఉమెన్ ప్రొటెక్షన్ యాప్ ఆంధ్రప్రదేశ్ 'ను ఫ్రీగా డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. నెల రోజుల పాటు అన్ని ప్రాంతాల్లోని విద్యా సంస్థల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించి, బాలికలు, మహిళల హక్కులపై ప్రచారం చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాలను మంచికి ఉపయోగించుకోవాలని సూచించారు మహిళలను చైతన్యవంతం చేసే అవగాహన సదస్సులను ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీని, పోలీసు శాఖను ఎమ్మెల్యే అభినందించారు. మహిళల హక్కులు, బాల్యవివాహాలు



తదితర అంశాలపై విద్యార్థినులు, కళాకారులు ప్రదర్శించిన నాటికలు, ఆలపించిన చైతన్య గీతాలు మహిళల్లో చైతన్యం నింపాయి. విద్యార్థినిలు ప్లకార్డుల రూపంలో మహిళా చైతన్య నినాదాలను ప్రదర్శించడం ఆకట్టుకుంది. మహిళలకు వైద్య శిబిరం, సహపంక్తి భోజనాలు ఏర్పాటు ఆకర్షణ గా నిలిచాయి. సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్ను ఆవిష్కరించారు. అతిథులను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఆర్డిఓ సువర్ణ, డిఎం అండ్ హెచ్ఓ ఫిరోజ్ బేగం, డిఆర్ డిఎ పిడి నరసయ్య, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, ఎస్ బి సి ఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, పెదపల్లి సర్పంచ్ మంగ్లీ బాయి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, సీఐలు సురేష్, నరేందర్ రెడ్డి, సునీత, ఎస్ఐలు లింగన్న, మల్లికార్జున రెడ్డి, వెంకటనారాయణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గా మల్లెల ప్రసాద్ ఏకగ్రీవం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ పిడిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర సభ్యునిగా మల్లెల ప్రసాదను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కణేకల్ మండలం కార్యదర్శి మహీంద్ర మాట్లాడుతూ చిన్న కారణాలతో 2013లో రెండుగా చీలిపోయి, కొంత నష్టాన్ని చవిచూసిందని, గత రెండేళ్ళుగా రెండు సంస్థలు చర్చించుకున్న ఫలితంగా ఈ నెల 14న నెల్లూరు నగరంలో రెండు సంఘాలు ఒకటిగా ఏర్పడ్డాయి అన్నారు. మంగళవారం స్థానిక కణేకల్ మండలంలో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కు రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానం కార్యక్రమం ఆ సంఘం సభ్యులు నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా ప్రైవేటీకరణ, విద్యా కాషాయకరణ ముమ్మరం చేసిందన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా యూజీసీని సవరిస్తూ రాష్ట్రాల ఫెడరల్ హక్కులను దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకుందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ, నిరుద్యోగులకు మొండి చేయి చూపించారని ఆరోపించారు. కేంద్ర వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి కేవలం నాలుగు శాతం మాత్రమే నిధులు విడుదల చేయటం దుర్మార్గమన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి



సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. తల్లికీ వందనం పథకాన్ని ఇంకా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న రూ. 3వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ కణేకల్ మండలం కార్యదర్శి మహీంద్రా, చిన్నెకేశవ్, పణింద్ర, అరుడప్ప, నింకేష్, నవీన్, హనుమేష్, శివమూర్తి, అభిషేక్, పి. అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జూనియర్ కళాశాలలో పదేపదే విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్న స్పందించని అధికారులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఎస్సార్ జూనియర్ కళాశాల ఘటనపై అధికారులు స్పందించకపోతే కళాశాలపై ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని పిడిఎస్యు జిల్లా ప్రధనకార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి శ్రీకాంత్ , విద్యార్థి ధర్మవరం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన విద్యార్థి రాత్రి కళాశాల వెనకాల పక్క ఉన్న దానిమ్మ తోటలో ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని, ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. ఇంతవరకు యాజమాన్యం కూడా మరణంపై స్పందించకపోవడంతో ఎస్సార్ కళాశాల గేటు ముందు విద్యార్థి శవంతో పి డి ఎస్ యు, మిగిలిన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఎస్సార్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని, అలాగే ఆర్ ఐ ఓ ని వెంటనే సస్పెండ్ చేయాలని కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమంలో అన్న వితరణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కురుకుంట ఉపసర్పంచ్ మాధవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కురుకుంట అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బళ్లారి రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో లైన్మెన్ వెంకటనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య, పరమేశ్, వెంకటరమణ, భరత్, పవన్, కురుకుంట మాజీ ఎంపీటీసీ కుమార్రెడ్డి, ఆర్డీటి క్రికెటర్ సర్దార్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ లోన్లకు అప్లై చేసిన వారు ఇంటర్వ్యూలకు హాజరు కండి



**-ఎంపీడీవో కుల్లాయి స్వామి**

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు బీసీ కార్పొరేషన్ లోను విషయం పై అప్లై చేసుకున్న లబ్ధిదారులు 19వ తేదీ గురువారం వారి సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీవో కుల్లాయి స్వామి పత్రిక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ తేదీ గురువారం ఉదయం 10:30 కు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కూడేరు, జల్లిపల్లి బ్యాంకు వారు అప్లై చేసిన లబ్ధిదారులు ఇంటర్వ్యూ చేస్తారని, అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పెనకచర్ల డ్యాం బ్యాంకువారు బీసీ కార్పొరేషన్ లోన్లు కింద అప్లై చేసిన అభ్యర్థులను ఇంటర్వ్యూలు జరుపుతున్నారని, బిసి కార్పొరేషన్ లోన్స్ కు అప్లై చేసిన అందరూ స్థానిక కూడేరు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు తెలిపిన సమయంలో హాజరు కావలసినదిగా తెలియజేశారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన మెట్టు విశ్వనాథరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణము నందు వైఎస్ఆర్సిపి కార్యకర్త వీరేష్ కు అనారోగ్యం కాలుకు ఆపరేషన్ ఎంచుకొని ఇంటి వద్ద ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి పరామర్శించారు. ఏమి దిగులు పడద్దని త్వరలోనే ఆరోగ్యం కుదుటపడుతుందని మీ అందరికీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, పార్టీ నాగిరెడ్డి, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, హనుమంతరావు, కలేకుర్తి భాస్కర్ రెడ్డి, మారన్న తదితరులు పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ను సన్మానించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

**-అహుడా అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ**

**-సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా...**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టీసీ వరుణ్ నియమితులైన తర్వాత తొలిసారి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వరుణ్ స్వగృహానికి మంగళవారం విచ్చేశారు. అహుడ అభివృద్ధికి చైర్మన్ గా తీసుకుంటున్న నిర్ణయాలను అభినందిస్తూ ముత్యాల మాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య అహుడ అభివృద్ధి గురించి సుదీర్ఘ చర్చ జరిగింది. తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ భరోసా ఇచ్చారు. అహుడా అభివృద్ధి విషయంలో అవలంబిస్తున్న విధివిధానాల గురించి చైర్మన్ టి సి వరుణ్ వివరించారు.



## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా తరగతులు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండలంలోని అంగన్వాడి కార్యక ర్తలకు ఆరు రోజుల పాటు శిక్షణ తరగ తులు నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓలు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో శిక్షణ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాలైన బోధనా పద్ధతులు తెలిపి మెరుగైన శిక్షణ ఇచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో హెచ్ఎం శిరీష జిల్లా రిసోర్స్ పర్సన్స్ చిన్న రెడ్డప్ప, మహేష్ రెడ్డి, నాగేంద్ర, సూపర్వైజర్లు నరసమ్మ, మౌలాబి, లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 19న మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉదయం 10:00 నుండి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అంజనప్ప తెలిపారు. లబ్ధిదా రులు దరఖాస్తు చేసుకున్న సమయం లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన సర్టిఫికెట్లు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు. రుణాలు ఇప్పిస్తామని దళారులు మధ్యవర్తులు మాటల నమ్మవద్దని ఎవరు మోసపోకూడదని ఆయన సూచించారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేత




కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం నందు ఎంఈఓ చెన్న కృష్ణ చేతుల మీదుగా 2023 24 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినిలు చరిత, రిమా తబస్సుం లకు 5000 చొప్పున శ్రీధర్ రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ దివంగత ఉపాధ్యా యురాలు సోమగట్ట నర్మదమ్మ జ్ఞాపకార్థం ఈ నగదు ప్రోత్సాహక బహుమతులను అందించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్మదమ్మ కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం

లేపాక్షి, మేజర్ న్యూస్: స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని అంగన్వాడి టీచర్లకు 2020 నిపున్ భారత్ మిషన్లో భాగంగా సాల్ట్ ప్రథమ వారి ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజుల పాటు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ఉర్దూ ఉన్నత పాఠశాల నందు ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమంలో ఆటల ద్వారా అభ్యాసనం అంగన్వాడీలలో ప్రారంభించబోయే పూర్వ ప్రాథమిక పాఠశాల యొక్క ఆవశ్యకత పిల్లల భాషాభివృద్ధి, గణితాభి వృద్ధి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంఈఓలు నాగరాజు నాయక్, కుళ్లాయప్ప , ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్షాద్, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, మంజుల, డిస్టిక్ ఆర్పిలు సురేష్ బాబు, లక్ష్మీనారాయణ, పణిభూషణ్ రావు, ప్రభాకర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్య నారాయణ, మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని వంకమద్ది గ్రామ పంచాయతీ పరిధిలో రైతు మేకల చంద్ర శేఖర్ పొలంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులు విత్తనం నుంచి అమ్మకం వరకు వివరించడమైనది. ఇండి గ్యాప్ సర్టిఫి కేషన్ ద్వారా నాణ్య మైన పంటను పొంది దానికి విలువ ఆధారిత ఉత్పత్తు లను పొంది ఆ ఉత్పత్తులకు ధ్రువీకరణ ద్వారా ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా రైతులు ఆదాయం రెట్టింపు అవుతుందని వివరించారు. ఈ ఇండి గ్యాప్ సర్టిఫి కేషన్ ద్వారా పొందే ఉత్పత్తులలో తక్కువ శాతం క్రిమి, రసాయన అవశేషాలు ఉండడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలం పరిసరాల విశ్లేషణ ( ఈస )పై చాట్ల ద్వారా పొలంబడిలో రైతులు వేరుశనగ పంట పై పరిశీలించిన అంశములను చార్ట్ లపై వివరించడం జరిగింది. పొలంబడి ఐపిఎం కిట్లు రైతులకు పంపిణీ చేసారు. రైతులు



పొలంబడి ద్వారా నేర్చుకున్న సాంకేతిక పరమైన పద్ధతులు వారి పొలాలలో వాటి అమలు చేయాలని తెలియజేయడమైనది. ఆదే విధంగా రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎన్ పి కుంట నందు పరిశీలించారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు రైతు పొందాలంటే భూమి కలిగిన ప్రతి రైతుకు రైతు ఐడి ఖచ్చితంగా చేసు కోవాలని తెలియపరిచారు. మండల పరిధిలోని భూమి గల ప్రతి రైతు తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి తమ పేరును నిర్ణీత గడువులోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం కానిస్టేబుల్‌కు ఎస్పీ అభినందన

**– పతకాలు ప్రదానం చేయడంతో పాటు సన్మానించిన ఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో నాలుగు పతకాలు సాధించిన కళ్యాణదుర్గం కానిస్టేబుల్ షఫీ ను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. పతకాలు ప్రదానం చేయడంతో పాటు కానిస్టేబుల్ కు సన్మానం చేశారు. వివరాలు... ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో అన్ని జిల్లాల నుండి సుమారు 1000 మంది అథ్లెట్స్ పాల్గొన్నారు. ఈనెల 7,8,9 తేదిలలో స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో జరిగిన 100 మీటర్స్ ఈవెంట్ లో మూడవ స్థానం... 200 మీటర్స్ లో ప్రథమ స్థానం... 400 మీటర్స్ లో ప్రథమ స్థానం... 4-100 రిలేలో రెండో స్థానం లో నిలిచి మొత్తం 4 పతకాలు సాధించాడు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారు కానిస్టేబుల్ షఫీని అభినందిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛేంబర్లో ఈరోజు సన్మానించారు. వచ్చే



నెల మార్చి నాలుగు నుండి తొమ్మిదవ తేదీ వరకు బెంగుళూరులో నిర్వహించే జాతీయ పోటీలకు అర్హత సాధించాడు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఒలంపియాడ్ విద్యార్థులకు అభినందనల వెల్లువ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్, ప్యాట్, మ్యాట్ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రశంసా పత్రము, క్యాష్ అవార్డులతో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి పరీక్షలలో ఇంతటి ఘన విజయాన్ని సాధించడం ఒక శ్రీ చైతన్య విద్యా సంస్థకే సాధ్యమని తెలిపారు తర్వాత విజయం సాధించిన 16 మంది విద్యార్థులకు క్యాష్ అవార్డును ప్రధానం చేశారు మరియు 110 మంది విద్యార్థులను మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లతో అభినందించారు కరువు జిల్లా ఆయన అనంతపురంలో ఇలాంటి ఆణిముత్యాలను వెలికితీయడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని తెలిపారు ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారి కృషికి కారణమైన ఉపాధ్యాయులను సైతం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం ఏవో గోపాల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.



## రమేష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**– స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన బుల్లెట్ లింగమయ్య**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాడిపత్రి వైసిపి నేత రమేష్ రెడ్డి పై దళిత సంఘాల నేతలు తో కలసి వాల్మీకి సేవ దళ్ పార్లమెంటు అధ్యక్షుడు, బుల్లెట్ లింగమయ్య, ప్రెస్ క్లబ్ లో, మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య దళిత ఉద్యోగుల పట్ల రమేష్ రెడ్డి వ్యాఖ్యల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ఉద్యోగులపై అసభ్యకర పదజాలంతో దూషించడం సిగ్గుచేటని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రమేష్ రెడ్డి ఇంటి నిర్మాణం చేపట్టారనీ తెలి పారు. రాజకీయ ప్రత్యర్థులతో సమస్యలు ఉంటే తేల్చుకోవాలని, దళితుల పైన అవాకులు చవాకులు పేలడం సరికాదని సూచించారు . జేసీ ప్రభాకర్ రెడ్డి తలుచుకుంటే పరిస్థితి వేరేగా ఉంటుందని హెచ్చరించారు.